PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 100, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 31 - మే - 2026 , వెల రూ.5/-



## ప్రాజెక్టుల పూర్తికి గడువు విధించండి: సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదు
- "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవ తేదీలు ప్రకటించాం
- పెద్ద పరిశ్రమలను 18 నెలల్లోగా ఉత్పత్తి ప్రారంభించాలి
- . దశాబ్దాల తరబడి జాప్యం చేయడం సరైన విధానం కాదు'




### పులి దాడిలో 9 దూడలు మృతి చెందడంపై అధికారుల అప్రమత్తం

పులిని బంధించాలని అటవీ శాఖకు డిప్యూటీ సీఎం ఆదేశం

అధునాతన టెక్నాలజీతో 24 గంటల పర్యవేక్షణకు ఏర్పాట్లు

నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలి

అమరావతి: పోలవరం జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు.


## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు: రాహుల్ గాంధీ




సీయూఈటీ యూజీ 2026 పరీక్షలో సాంకేతిక లోపం

పలు కేంద్రాల్లో రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభం

సమస్యను పరిష్కరించామని, అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ప్రకటన



### 114 సంస్థలకు 1,269 ఎకరాల

## భూమిని కేటాయించాం

- అమరావతిలో 114 సంస్థలకు భూముల కేటాయింపు
- వీటిలో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయని వెల్లడి
- తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదన్న మంత్రి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భూ కేటాయింపులు, నిర్మాణ పనుల పురోగతిపై మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ మిగతా 2 లో

# సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారు

### దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయి

- ★ సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారు
- ★ "వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు నాకు కూడా తెలియవు
- ★ మావోయిస్టులు తుపాకులతో రాజ్యాధికారాన్ని సాధించలేరు
- ★ రెండు బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు.



అమరావతి: గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు విమర్శించారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ మిగతా 2 లో




## హైదరాబాద్ శివారులోని ముష్కిన్ చెరువు కబ్జా యత్నం భగ్నం

- చెరువు మధ్యలో కట్ట నిర్మించి.. రూ.5,500 కోట్ల భూకబ్జా కుట్రను భగ్నం చేసిన హైడ్రా
- చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను కూల్చివేసిన హైడ్రా
- రెండు నెలల నోటీసు తర్వాత రంగంలోకి దిగిన అధికారులు
- చెరువు సరిహద్దులకు కంచె వేసి పరిరక్షణ చర్యలు ప్రారంభం




### రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

- మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,
- తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోంది
- రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు: కిషన్ రెడ్డి
- రైతులు ఇబ్బంది పడుతుంటే.. మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని విమర్శ

హైదరాబాద్: మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, మిగతా 2 లో

## ఆధునిక యుద్ధాల్లో ఏఐ కీలకం.. భవిష్యత్ యుద్ధాలకు అదే ఆయుధం: ఆర్మీ చీఫ్



వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, వనరుల నిర్వహణకు ఏఐ తప్పనిసరి అని వెల్లడి

యుద్ధక్షేత్రంలో డ్రోన్ల వినియోగం, కౌంటర్ అటాక్ సామర్థ్యం పెంచుకోవాలని సూచన

భారీ వనరుల నిర్వహణకు ఆటోమేషన్, ఏఐ ఎంతో అవసరమని స్పష్టీకరణ

## ప్రజాప్రతినిధులు వారంలో ఒకరోజు క్షేత్రస్థాయిలో ఉండాల్సిందే

### కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు జమీందార్లలా తయారయ్యారు

★ ఇకపై 10 రోజులకోసారి కార్యకర్తలను కలుస్తా




హైదరాబాద్: ఇకపై క్షేత్రస్థాయి కార్యకర్తలను తాను 10 రోజులకోసారి కలుస్తానని.. నెలలో మూడు రోజులు వారి కోసం సమయం కేటాయిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాల్సిందేనన్నారు. గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. "మంత్రులు.. తాము ఇన్‌ఛార్జిగా ఉన్న జిల్లాకు ప్రతి 10 రోజుల్లో ఒకరోజు వెళ్లి.. పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా సమయం కేటాయించాలి. మిగతా 2 లో

### సీఎల్పీ సమావేశానికి ముందే

## గవర్నర్‌తో డీకే భేటీ

### గవర్నర్‌ను కలిసిన డీకే శివకుమార్.. ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై చర్చ

ముఖ్యమంత్రిగా తన ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై చర్చించినట్లు ఊహాగానాలు

ప్రమాణ స్వీకారానికి జూన్ 3వ తేదీని దాదాపుగా ఖరారు చేసినట్లు సమాచారం

మరోవైపు డిప్యూటీ సీఎం పదవి కోసం కాంగ్రెస్‌లో తీవ్రస్థాయిలో లాబీయింగ్

కర్ణాటక: కర్ణాటక ముఖ్యమంత్రి పదవి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ అనూహ్యంగా పావులు కదిపారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశం జరగడానికి ముందే ఆయన శనివారం గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాత్‌తో భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. తన సోదరుడు, మాజీ ఎంపీ మిగతా 2 లో



## రాష్ట్రంలో సైబర్ నేరాల కట్టడికి 'ఏపీ సైబర్ గార్డ్' ఏర్పాటు

### డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టవ్వాలి


- ఫిర్యాదు అందిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశాలు
- ఆరు స్తంభాల వ్యవస్థతో సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రణాళిక
- ఏపీలో నేరం చేస్తే తప్పించుకోలేమనే భయం



నేరగాళ్లకు కలగాలని సీఎం స్పష్టం

అమరావతి: "డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్లు చేసి ప్రజలను భయపెడుతూ డబ్బులు దోచుకునే వారే అరెస్ట్ కావాలి. ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి" మిగతా 2 లో

## మరో ఆపరేషన్ సిందూర్‌కు సైన్యం సిద్ధం.. ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు




త్రివిధ దళాల మధ్య సమన్వయం పెంపు

ఆధునిక యుద్ధ తంత్రంపై ప్రత్యేక దృష్టి

సరిహద్దుల్లో నిరంతర నిఘా ఏర్పాటు

సైనికులు, పౌరుల రక్షణకు ప్రాధాన్యం

అధికారిక సమాచారాన్నే నమ్మాలని ప్రజలకు పిలుపు

## రాజస్థాన్‌లోని పలు జిల్లాలను
# ముంచెత్తిన ఇసుక తుఫాను

రాజస్థాన్: రాజస్థాన్‌లోని పలు జిల్లాలను శనివారం శక్తిమంతమైన ఇసుక తుపాను ముంచెత్తింది. దట్టమైన ధూళి మేఘాలు ఆకాశాన్ని కమ్మేయడంతో వాతావరణం ఒక్కసారిగా అంధకారంగా మారింది. ఇసుక తుపాను అనంతరం భారీ వర్షం కురిసింది. ఈ తుపాను ప్రభావం చురు జిల్లాపై అధికంగా కనిపించగా, బికనీర్, శ్రీ గంగానగర్ జిల్లాల్లోనూ జనజీవనం అస్తవ్యస్తమైంది. సుమారు 30 నిమిషాల పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ తుపాను బీభత్సం సృష్టించింది. ఈ గాలులకు ఇసుక భారీగా కొట్టుకొచ్చి రోడ్లు, నివాస ప్రాంతాలను కప్పేసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రహదారులపై కొన్ని అడుగుల మేర ఇసుక పేరుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తుపాను సమయంలో దారి కనిపించక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ప్రస్తుతం కొనసాగుతున్న పశ్చిమ అలజడుల ప్రభావం వల్లే ఈ ప్రాంతంలో తరచూ ఉరుములు, వర్షాలతో కూడిన ఇసుక తుపానులు ఏర్పడుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ తుపానుల వల్ల తీవ్రమైన ఎండల నుంచి కొంత ఉపశమనం లభించినప్పటికీ, రవాణా, విద్యుత్ సరఫరా వ్యవస్థలకు అంతరాయం కలుగుతోంది. శ్రీ గంగానగర్ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటడం అక్కడి తీవ్ర పరిస్థితులకు అద్దం పడుతోంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం గానీ, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం గానీ జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లోనూ బికనీర్, షెఖావతి ప్రాంతాల్లో ఇలాంటి వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

## ప్రాజెక్టుల పూర్తికి తగడువు విధించండి
# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అమరావతి: రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదని, వాటి పూర్తికి కచ్చితమైన కాలపరిమితి నిర్దేశించుకుని పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్టీసీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులతో పాటు దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ల పనులపైనా చర్చించారు. “ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవ తేదీలు ప్రకటించాం. పెద్ద పరిశ్రమలను 18 నెలల్లోగా ఉత్పత్తి ప్రారంభించాలని చెబుతున్నాం. అదే తరహాలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను పూర్తి చేయాలి. దశాబ్దాల తరబడి జాప్యం చేయడం సరైన విధానం కాదు” అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు, నిధుల సమీకరణ, టెండర్ల ప్రక్రియ వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఆర్టీసీపై జరిగిన సమీక్షలో, సంస్థ ఆస్తులను సద్వినియోగం చేసుకుని, బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈవీ బస్సుల కొనుగోళ్లపై కూడా అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ శివారులోని ముష్కిన్ చెరువు కబ్జా యత్నం భగ్నం

హైదరాబాద్: హైదరాబాద్ శివారు ప్రాంతంలో భారీ భూకబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు భగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలోని పుప్పాలగూడ, నార్సింగి సమీపంలో ఉన్న ముష్కిన్ చెరువును ఆక్రమించుకునేందుకు కొందరు చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నారు. సుమారు రూ.5,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడారు. వివరాల్లోకి వెళితే, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముష్కిన్ చెరువుపై కన్నేశారు. పేదలతో గుడిసెలు వేయించి, భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. గ్రామ రికార్డుల ప్రకారం 59.11 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు మధ్యలో ఏకంగా మట్టితో కట్ట నిర్మించి, 34 ఎకరాలకు పైగా భూమిని కబ్జా చేసేందుకు ప్లాన్ చేశారు. ఈ విషయంపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు, ఆక్రమణదారులకు రెండు నెలల క్రితమే నోటీసులు జారీ చేశారు. అయినా వారు ఖాళీ చేయకపోవడంతో శనివారం చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను, గుడిసెలను పూర్తిగా తొలగించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువు సరిహద్దుల వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. నగరంలోని చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## ఆధునిక యుద్ధాల్లో ఏఐ కీలకం..
# భవిష్యత్ యుద్ధాలకు అదే ఆయుధం: ఆర్మీ చీఫ్

ఢిల్లీ: ఆధునిక యుద్ధ క్షేత్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతోందని, వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. మారుతున్న యుద్ధ తంత్రంలో వస్తున్న సంక్లిష్టతలను అధిగమించేందుకు కొత్త టెక్నాలజీలు తప్పనిసరిగా అవసరం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శనివారం నాడు పుణేలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో 150వ కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌ను సమీక్షించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత యుద్ధ క్షేత్రాలు భారీ స్థాయిలో సమాచారాన్ని సృష్టిస్తున్నాయని, అనేక రకాల వనరులు ఇందులో భాగమవుతున్నాయని జనరల్ ద్వివేది వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో కమాండర్లు, సైనికులు వేగంగా సమాచారాన్ని విశ్లేషించి, తక్షణమే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. “యుద్ధ వేగం ఎక్కువగా ఉన్నప్పుడు, వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అదనపు సాంకేతిక మద్దతు అవసరం. ఇక్కడే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవసరం ఏర్పడుతుంది. భారీ వనరులను ఒకేసారి నియంత్రించడం కష్టమైనప్పుడు ఏఐ సాయపడుతుంది” అని ఆయన తెలిపారు. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో ‘అబ్జర్వ్, ఓరియెంట్, డిసైడ్, యాక్ట్’ (ఓఓడీఏ) అనే సైకిల్ ఉంటుందని, సంక్లిష్ట పరిస్థితుల్లో దీనిని వేగవంతం చేసేందుకు ఏఐ టెక్నాలజీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. ముఖ్యంగా స్మాల్ లాంగ్వేజ్ మోడల్స్, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ వంటివి సమాచారాన్ని వేగంగా ప్రాసెస్ చేయడానికి, వనరులను సమర్థవంతంగా కేటాయించడానికి దోహదపడతాయని అన్నారు. ఇదే సమయంలో సైనిక కార్యకలాపాల్లో డ్రోన్ల పాత్ర కూడా గణనీయంగా పెరిగిందని జనరల్ ద్వివేది హైలైట్ చేశారు. “ప్రస్తుత వాతావరణంలో, శత్రువుల నుంచి డ్రోన్ల ముప్పు అధికంగా ఉంది. వాటిని ఎదుర్కోవడానికి మనకు కౌంటర్-డ్రోన్ వ్యవస్థలు అవసరం. అదే సమయంలో, మన డ్రోన్లను కూడా సమర్థంగా ఉపయోగించుకోవాలి. యుద్ధ క్షేత్రంలో వనరులు భారీగా పెరిగిపోయాయి” అని ఆయన పేర్కొన్నారు. డ్రోన్లు, సెన్సార్లు, నిఘా పరికరాలు వంటి వాటిని సమర్థంగా నిర్వహించడానికి ఆటోమేషన్ తప్పనిసరి అని, ఇందుకు ఏఐ కీలకమైన సాధనంగా నిలుస్తుందని జనరల్ ద్వివేది అభిప్రాయపడ్డారు.

# మరో ఆపరేషన్ సిందూర్‌కు సైన్యం సిద్ధం..

ఢిల్లీ: భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం త్రివిధ దళాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. సరిహద్దుల్లో ప్రస్తుత ప్రశాంతత కేవలం తాత్కాలికమేనని తెలిపారు. శత్రు దేశాల కదలికలపై నిరంతరం నిఘా ఉంచామని స్పష్టం చేశారు.

పటిష్ఠంగా వ్యూహాలు

ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా త్రివిధ దళాల మధ్య సమన్వయం పెంచుతున్నట్లు ద్వివేది తెలిపారు. యుద్ధరంగంలో ప్రతి కదలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. అందుకే సైనికులతో పాటు పౌరుల రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 24 గంటలూ రక్షణ దళాలు అప్రమత్తంగా ఉంటున్నాయని వివరించారు.

సమాచార యుద్ధంలో ప్రజల పాత్ర

సమాచార యుద్ధంలో విజయం సాధించాలంటే దేశ ప్రజల మద్దతు ఎంతో అవసరమని జనరల్ ద్వివేది పేర్కొన్నారు. అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రజలు విశ్వసించాలని పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే తాటిపైకి వచ్చినప్పుడే శత్రువుపై విజయం సాధ్యమవుతుందని వివరించారు.

## రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం
# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

హైదరాబాద్: మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలాడుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు. ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?”

హైదరాబాద్: తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. “కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. ‘మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా’ అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?” అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా ఇవాళ తిరుగుబాటు మూడ్‌లో ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

## ప్రజాప్రతినిధులు వారంలో ఒకరోజు
# క్షేత్రస్థాయిలో ఉండాల్సిందే

మొదటి పేజి తరువాయి

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్లు, సీనియర్ నాయకులు వారంలో ఒకరోజు నియోజకవర్గాలకు వెళ్లి కార్యకర్తలను కలవాలి. నాతో సహా ఎవరు ఎక్కడికి వెళ్లాలనేది పీసీసీ అధ్యక్షుడు నిర్ణయిస్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ క్యాడర్.. సోషల్ మీడియా వారియర్లుగా మారి పార్టీ కోసం పనిచేశారు. కానీ, ఇప్పుడు కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు జమీందార్లలా తయారయ్యారు. సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత ప్రచారం చేసుకోవడమే తప్ప.. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయనీయడం లేదు. పార్టీ కోసం సోషల్ మీడియా వినియోగంపై ఎమ్మెల్యేలకు శిక్షణ ఇవ్వాలి.

### ‘సర్’పై సమన్వయంతో పనిచేయాలి..

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం(సర్)పై పార్టీ నాయకులంతా సమన్వయంతో పనిచేయాలి. నేతలు క్షేత్రస్థాయికి వెళ్తేనే కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయిలో పనిచేస్తారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలో నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించాలి. నగర పరిధిలోని 15 నియోజకవర్గాలవారీగా ‘సర్’పై సమావేశాలు పెట్టాలి. మహిళా కాంగ్రెస్ తరఫున క్లస్టర్ల వారీగా భేటీలు నిర్వహించాలి. ‘సర్’లో భాగంగా ఓట్ల తొలగింపుతో సామాన్యులు, పేదలు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు రాబోతున్నాయో నాయకులు గుర్తించడం మంచి పరిణామం. లంబాడీలు, ఆదివాసీలు, వలస కార్మికులకు పెద్ద సమస్య కావొచ్చు. దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ సమస్యలకు పరిష్కారంపై అందరూ సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి.

అప్పుడు పనిచేసిన వారిని ఇప్పుడు పరిగణనలోకి తీసుకోవాలి..

గతంలో డిజిటల్ విధానంలో ఎక్కువ సభ్యత్వాలు చేయించిన వారికి రాహుల్‌గాంధీతో సన్మానం చేయించాం. అప్పుడు కీలకపాత్ర పోషించిన వారిని ఇప్పుడు ‘సర్’ కార్యక్రమంలో పనిచేసేలా పరిగణనలోకి తీసుకోవాలి. 119 అసెంబ్లీ, 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ‘సర్’ పర్యవేక్షణకు ఇన్‌ఛార్జులను నియమించాలి. అసెంబ్లీ ఇన్‌ఛార్జులు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందే. వారు సరిగా పనిచేస్తే ఒక్క ఓటు కూడా తొలగించకుండా చూడొచ్చు. ఈ విషయంలో పీసీసీ మాజీ అధ్యక్షుల సలహాలు, సూచనలు తీసుకోవాలి. దాదాపుగా నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీ చేశాం. పార్టీ తరఫున ఇప్పుడు వేల మంది సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ఉన్నారు. వలస పోయిన వారి ఓట్లు తొలగించకుండా వారంతా జాగ్రత్తలు తీసుకోవాలి” అని సీఎం చెప్పినట్లు పార్టీ వర్గాలు వివరించాయి. ‘సర్’ విషయంలో ఎలా వ్యవహరించాలనే అంశంపై మంత్రులు, ఇతర నేతలు తమ అభిప్రాయాలను ఈ సందర్భంగా చెప్పారు. ఒక నాయకుడు మాట్లాడుతుండగా.. సీఎం కల్పించుకుని ముందు గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలోపేతంపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు?, పోలింగ్ బూత్ ఏజెంట్ల నియామకాలు ఇంకా ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించినట్లు తెలిసింది.

## రాష్ట్రంలో సైబర్ నేరాల కట్టడికి
# ‘ఏపీ సైబర్ గార్డ్’ ఏర్పాటు

అమరావతి: “డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్లు చేసి ప్రజలను భయపెడుతూ డబ్బులు దోచుకునే వారే అరెస్ట్ కావాలి. ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి” అని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు శాఖను ఆదేశించారు. ఏళ్ల తరబడి కష్టపడి దాచుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకుంటుంటే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ పరిస్థితిని అరికట్టాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని సైబర్ నేర రహితంగా మార్చడమే లక్ష్యమని, ఏపీ ప్రజలను మోసం చేస్తే తప్పించుకోలేమనే భయం నేరగాళ్లకు కలగాలని ఆయన హెచ్చరించారు. సచివాలయంలో సైబర్ నేరాల కట్టడిపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సైబర్ నేరాలను సమూలంగా నిర్మూలించేందుకు పోలీసు శాఖ ‘ఏపీ సైబర్ గార్డ్’ పేరుతో ఒక సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దీనికి సంబంధించిన కార్యాచరణను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రికి వివరించారు. ఆరు స్తంభాల (6 పిల్లర్స్) ఆధారంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్‌బోర్డ్, టెక్నాలజీ-ఏఐ వినియోగం, పోలీసులకు శిక్షణ, 3-టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటివి ఉంటాయని పేర్కొన్నారు. మంగళగిరిలోని ‘ప్రభల టెక్ పార్క్’లో అత్యాధునిక సదుపాయాలతో రాష్ట్రస్థాయి సైబర్ వార్ రూం ఏర్పాటు చేస్తున్నామని, ఇది 30 రోజుల్లో అందుబాటులోకి వస్తుందని డీజీపీ తెలిపారు. సైబర్ మోసంపై ఫిర్యాదు అందిన వెంటనే ‘జీరో ఎఫ్ఐఆర్’ నమోదు చేసి, గోల్డెన్ అవర్ టైంలో స్పందించి బాధితుల డబ్బు బదిలీ కాకుండా చూడాలని సీఎం సూచించారు. ఇందుకు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని కోరారు. పోలీసు పెట్రోలింగ్ తరహాలోనే ‘సైబర్ పెట్రోలింగ్’ కూడా నిరంతరం జరగాలని చంద్రబాబు అన్నారు. నేరం జరగకముందే ప్రజలను అప్రమత్తం చేయడంపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మోసాలపై వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి వీబశ్రీవఎబత్‌వతీ:ూ× వంటి టెక్నాలజీలను వాడతామని, ఏడాదిలో 500 మంది పోలీసు అధికారులకు శిక్షణ ఇస్తామని డీజీపీ వివరించారు. 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు, 4 ప్రాంతీయ హబ్‌లు ఏర్పాటు చేసి నేరాలకు అడ్డుకట్ట వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సైబర్ నేరాల నియంత్రణలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఎల్పీ సమావేశానికి ముందే
# గవర్నర్‌తో డీకే భేటీ

మొదటి పేజి తరువాయి

తన సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన, గవర్నర్‌తో అనధికారికంగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రిగా తనను ఎన్నుకునే పక్షంలో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు, తేదీలపై చర్చించేందుకే ఈ భేటీ జరిగిందని శివకుమార్ వర్గాలు చెబుతున్నాయి. జ్యోతిష్కులు సూచించిన ప్రకారం జూన్ 1, 3, 5 తేదీల్లో ఒక మంచి ముహూర్తాన్ని ఖరారు చేసే అంశంపై గవర్నర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జూన్ 3వ తేదీన ప్రమాణ స్వీకారం చేసేందుకు డీకే శివకుమార్ మొగ్గు చూపుతున్నారని, ఈ విషయాన్ని గవర్నర్ కార్యాలయానికి కూడా చేరవేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రమాణ స్వీకార వేదికగా విధాన సౌధ మెట్ల భాగాన్ని గానీ, రాజ్‌భవన్‌ను గానీ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో ఉప ముఖ్యమంత్రి పదవుల కోసం తీవ్రమైన లాబీయింగ్ మొదలైంది. లింగాయత్ వర్గం నుంచి సీనియర్ నేతలు ఎం.బీ. పాటిల్, ఈశ్వర్ ఖండ్రే ఈ పదవిని ఆశిస్తున్నారు. అలాగే, మాజీ స్పీకర్ యూటీ ఖాదర్, సీనియర్ ఎమ్మెల్యే తన్వీర్ సైత్, సిద్ధరామయ్యకు అత్యంత సన్నిహితుడైన జమీర్ అహ్మద్ ఖాన్ కూడా డిప్యూటీ సీఎం రేసులో ఉన్నారు. ఎస్సీ వర్గం నుంచి సీనియర్ నేతలు జి.పరమేశ్వర, హెచ్.సి. మహదేవప్ప కూడా ఆశలు పెట్టుకున్నారు. అయితే, వివిధ వర్గాల నుంచి తీవ్రమైన పోటీ ఉండటంతో పార్టీలో అనవసర విభేదాలు రాకుండా ఉండేందుకు అసలు డిప్యూటీ సీఎం పదవులే లేకుండా చేయాలనే ఆలోచనను కూడా కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. కొత్త ముఖ్యమంత్రితో పాటు దాదాపు 12 నుంచి 14 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. సీఎల్పీ సమావేశం సాయంత్రం 4 గంటలకు జరగనుండగా, అంతకుముందే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం కర్ణాటక రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

## సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని
# ప్రజలు బాగా గుర్తించారు

మొదటి పేజి తరువాయి

సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. “వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు నాకు కూడా తెలియవు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారు. మావోయిస్టులు తుపాకులతో రాజ్యాధికారాన్ని సాధించలేరు. వీళ్లు మాత్రం గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారు? వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉంది. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉంది. ఆమె పోరాటం వల్లే ఇప్పటికీ ఆ హత్య కేసు సజీవంగా ఉంది. నేటి తరానికి కూడా వీళ్ల హత్యా రాజకీయాలు తెలుస్తున్నాయి” “నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లులపై కేంద్రం పట్టుదలగా ఉంది. ఇవి దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయి. రెండు బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు. బిల్లులను గతంలో వ్యతిరేకించిన వారి ఆలోచనలు ఇప్పుడు మారొచ్చు. తెదేపా ప్రకటించిన 33 శాతం రిజర్వేషన్లు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. మహిళలకు మొదటినుంచి మా పార్టీ అండగా ఉంది. పునర్విభజనలో 2011 జనాభా లెక్కలైనా, తాజా జనాభా లెక్కలైనా మనకు నష్టం. ఉన్న స్థానాలను 50 శాతం పెంచితే ఎవరికీ నష్టం ఉండదు” అని ముఖ్యమంత్రి తెలిపారు.

### బక్కని నర్సింహులు వ్యాఖ్యలు సరికాదు: చంద్రబాబు

తెదేపా జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌ఛార్జులు, ముఖ్యనేతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమావేశమయ్యారు. హైబ్రిడ్ మహానాడు విజయవంతమైందన్నారు. మహానాడు సందర్భంగా తెలంగాణ తెదేపా నేత బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి తప్పుపట్టారు. తెలంగాణపై ఆయన చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏ ఒక్కరీ మనోభావాలు దెబ్బతీయకూడదని సూచించారు. తెలుగు జాతి ఒక్కటేనని చెప్పారు. తెదేపా పుట్టిందే తెలంగాణ గడ్డపై అని గుర్తుచేశారు. ఆ రాష్ట్రంలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉందన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాజ్యసభ స్థానాలకు అవకాశం కల్పించాలని పలువురు ఆశావహులు ఆయన్ను కోరారు. వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్‌రావు, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## పోలవరం అడవుల్లో పులి సంచారం..
# అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

ప్రజలు, పశువుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పులి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల పోలవరం జిల్లాలోని చికిలింత పంచాయతీలో పులి దాడి చేసి 9 దూడలను చంపిన ఘటనపై పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పులి తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్‌లో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. దీనిపై సమీక్ష నిర్వహించిన ఆయన, పులి వల్ల మనుషులకు, పశువులకు ఎలాంటి హాని జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పులి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు డ్రోన్లు, ట్రాప్ కెమెరాల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పవన్ సూచించారు. 24 గంటల పాటు నిఘా కోసం ప్రత్యేక ‘హనుమాన్’ బృందాలను రంగంలోకి దించాలని, అవసరమైతే వాటి సంఖ్యను పెంచాలని అన్నారు. పులిని సురక్షితంగా బంధించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) స్థాయి అధికారి ఈ ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, పశువులను కోల్పోయిన రైతులకు తక్షణమే మధ్యంతర పరిహారం అందించినట్లు, పూర్తి నష్టపరిహారాన్ని త్వరలో చెల్లిస్తామని అధికారులు పవన్‌కు వివరించారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని కూడా ఆయన ఆదేశించారు.

## మోదీ ‘విశ్వగురు’ అంటుంటారు కానీ ఒక్క పరీక్షను
# సరిగ్గా నిర్వహించడం లేదు: రాహుల్ గాంధీ

ఢిల్లీ: దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ధృవీకరించింది. ఇంతకుముందు నీట్ (యూజీ) పరీక్ష లీకైంది. ఈ నేపథ్యంలో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నామని ప్రధాని చెబుతుంటారని, కానీ కనీసం ఒక్క పరీక్షను కూడా సజావుగా నిర్వహించడం లేదని విమర్శించారు. సర్వర్ లోపం కారణంగా కొన్ని పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. విద్యార్థులను మధ్యాహ్నం 2:30 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతించారు. సాంకేతిక సమస్యను పరిష్కరించామని, పరీక్ష సమయం కోల్పోయిన విద్యార్థులకు నష్టపరిహారంగా అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో జరిగిన ఇతర పరీక్షల వైఫల్యాలను ప్రస్తావిస్తూ, “నీట్, సీబీఎస్ఈ, ఎస్సెస్సీ, ఈరోజు సీయూఈటీ. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థులు. కానీ ఒక్కదాన్నీ నిజాయితీగా నిర్వహించలేకపోయారు” అని ఆయన ఆరోపించారు. భారత్‌ను ‘విశ్వగురువు’గా మారుస్తున్నామని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలు, పారదర్శకత లోపంపై ఈ ఘటన మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.

# గాదె వెంకటరెడ్డి మృతిపై రేవంత్ సంతాపం

హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (85) మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాదె వెంకటరెడ్డి రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు, సహనశీలిగా పేరుగాంచారని, ఆయన హయాంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారని రేవంత్ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభకు ఐదుసార్లు ప్రాతినిథ్యం వహించిన ఆయన, మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని సీఎం పేర్కొన్నారు. 1940 జులై 10న ప్రకాశం జిల్లా పావులూరులో జన్మించిన గాదె వెంకటరెడ్డి న్యాయశాస్త్రం అభ్యసించారు. ప్రజాసేవపై ఉన్న ఆసక్తితో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1967లో పర్చూరు నియోజకవర్గం నుండి తన 27వ ఏటనే తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 1991 (ఉప ఎన్నిక), 1994లో పర్చూరు నుండి, అలాగే 2004, 2009లలో బాపట్ల నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో అగ్ర నేతలైన నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్యల మంత్రివర్గాల్లో దేవాదాయ శాఖతో పాటు పలు కీలక శాఖల మంత్రిగా ఆయన సమర్థవంతంగా సేవలందించారు. కాంగ్రెస్ తర్వాత ఆయన తెలుగుదేశం పార్టీ, వైసీపీలలో కూడా కొనసాగారు. ఒక విలువలతో కూడిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని ముగించి నిష్క్రమించిన గాదె వెంకటరెడ్డి మృతి పట్ల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## 114 సంస్థలకు 1,269 ఎకరాల భూమిని కేటాయించాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భూ కేటాయింపులు, నిర్మాణ పనుల పురోగతిపై మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ కీలక వివరాలను వెల్లడించారు. రాజధానిలో భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. అమరావతిలో ఇప్పటివరకు మొత్తం 114 సంస్థలకు 1,269 ఎకరాల భూమిని కేటాయించారు. ఇందులో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. అయితే, ఈ మొత్తం 114 సంస్థల్లో 3 సంస్థలు కొన్ని కారణాల వల్ల తమ కేటాయింపులను రద్దు చేసుకోగా.. మరో 3 సంస్థలకు గతంలో కేటాయించిన స్థలానికి బదులుగా వేరే చోట భూమిని కేటాయించినట్లు మంత్రి వివరించారు. అమరావతిలో స్టూడియోలు లేదా ఇతర సంస్థల స్థాపన కోసం తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రతిపాదనలు రాలేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అయితే, ముంబైకి చెందిన కొన్ని ప్రముఖ సినీ, వ్యాపార సంస్థలు అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు, భూముల కోసం ముందుకు వచ్చాయని తెలిపారు. రాజధానిలో భూములు కోరుతూ ముందుకు వచ్చే సంస్థల ఆర్థిక సామర్థ్యాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాతే కేటాయింపులు జరుగుతాయని మంత్రి చెప్పారు. అందుకోసం సదరు సంస్థల ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు, బ్యాలెన్స్ షీట్లను సమర్పించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. రాజధాని నిర్మాణ పనులకు ఎలాంటి డీజిల్ కొరత లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా భారీ నిర్మాణాలను వాయిదా వేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించినప్పటికీ.. అమరావతి రాష్ట్ర భవిష్యత్తు, రాజధాని కావడంతో పనులను ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తున్నామని చెప్పారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు ఎంతో నమ్మకంతో తమ భూములను త్యాగం చేశారని, కానీ గత ఐదేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా పనులను నిలిపివేస్తే రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతారని, వారి ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని నారాయణ పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా రాజధాని నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## వచ్చే ఏడాది కేటీఆర్ పాదయాత్ర.. కేసీఆర్ బస్సు యాత్ర

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిస్తున్న రాజకీయ పోరుకు మరింత పదును పెట్టేందుకు బీఆర్ఎస్ సన్నద్ధమైంది. ఎన్నికల హామీల అమలులో వైఫల్యం, ప్రజాసమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, పాలనలో అవినీతి, అధికార పార్టీ నేతల అక్రమాలపై ఆరోపణలను ప్రధాన అస్త్రాలుగా మలుచుకోవాలని గులాబీ పార్టీ నిర్ణయించింది. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ రంగాలకు చెందిన కార్మికుల మద్దతు కూడగట్టేలా ప్రభుత్వాన్ని నిరంతరం ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేసే కసరత్తు ప్రారంభించింది.

అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార కాంగ్రెస్ వ్యతిరేక ఓటు చీలి బీజేపీ వైపు మళ్లకుండా రాజకీయంగా అడ్డుకట్ట వేసే వ్యూహం కూడా అవసరమని భావిస్తోంది. యువతను ఆకర్షించే కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగంలో చురుకుదనం పెంచడం, భవిష్యత్‌లో కేటీఆర్ పాదయాత్ర, కేసీఆర్ బస్సు యాత్రల వంటి భారీ ప్రజా కార్యక్రమాలతో మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో దూకుడు పెంచేందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనే అంశాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇప్పటికే వరంగల్‌లో రైతు సదస్సు నిర్వహించిన బీఆర్ఎస్ త్వరలో తెలంగాణ భవన్‌లో యువజన, విద్యార్థి నేతలతో సమావేశం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. రైతుభరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు హామీలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వంపై నిరంతర రాజకీయ ఒత్తిడి తీసుకురావాలని పార్టీ నిర్ణయించింది.

అక్రమాలు, అవినీతి ఆరోపణలను ప్రజల ముందుంచడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ విశ్వసనీయతపై ప్రజల్లో నిరంతరం చర్చ జరిగేలా చూడాలని బీఆర్ఎస్ భావిస్తోంది. కేటీఆర్, హరీశ్‌రావులతోపాటు పార్టీ ముఖ్య నేతలు రేవంత్ ప్రభుత్వంపై రోజుకో ఆరోపణ, విమర్శలతో విరుచుకుపడుతున్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ఇప్పటికే అసెంబ్లీతోపాటు ప్రజా వేదికలు, సామాజిక మాధ్యమాలు, జిల్లా స్థాయిలో కార్యక్రమాల ద్వారా ఈ అంశాలను ప్రజల్లోకి నిరంతరం తీసుకెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడంపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, క్రియాశీల కార్యకర్తల గుర్తింపు, యువ నాయకత్వానికి ప్రాధాన్యం వంటి అంశాలపై కార్యాచరణ ప్రారంభించింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికిని మరింత బలోపేతం చేయాలని పార్టీ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఓట్ల రూపంలో మార్చుకోవడానికి ఇప్పటి నుంచే బూత్ స్థాయి నుంచే పార్టీ వ్యవస్థను పటిష్టం చేసే పనులు ప్రారంభమైనట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గ్రేటర్ పరిధిలో కొత్తగా ఏర్పాటైన మూడు కార్పొరేషన్లలో నెలకొన్న రాజకీయ పరిణామాలను కూడా బీఆర్ఎస్ అత్యంత కీలకంగా చూస్తోంది. ‘సర్’పై అవగాహన కార్యక్రమాల పేరిట నగర ఓటర్లతో మరింత సన్నిహిత సంబంధాలు పెంచుకోవాలని పార్టీ యోచిస్తోంది. సర్‌పై కేటీఆర్ గ్రేటర్ పరిధిలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు డిజిటల్ యుగంలో కీలకంగా మారుతున్న ‘జెన్ జీ’యువతను ఆకర్షించేందుకు ప్రత్యేక ముఖాముఖి సమావేశాలు, ఇంటరాక్టివ్ కార్యక్రమాలు నిర్వహించే ప్రణాళికను సిద్ధం చేస్తోంది.

## మహిళలకు రాజకీయాలు అవసరమా అనే వైసీపీ గొడ్డలి పార్టీ వాళ్లకి బుద్ధి చెప్పుతాం

### భవిష్యత్ తరాలకు గుర్తుండేలా మహిళలకు నారా లోకేష్ 33శాతం రిజర్వేషన్ ప్రకటన



నంద్యాల, నేటి శుభోదయ ::: తెలుగుదేశం పార్టీ మహానాడు ఇటీవల గొప్ప కనులపండువగా జరుపుకున్నామని, చరిత్రలోనే భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా, ఎన్ టీ ఆర్ స్ఫూర్తితో రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ 2026 మహానాడు వేదిక ద్వారా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించడం గొప్పదని, ఇది మరువలేని సంఘటనగా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ఉచిత నేత్ర మెగా వైద్య శిబిరంను ప్రారంభించి మీడియా సమావేశంలో అన్నారు.ఎప్పుడు మహానాడు జరిగిన 5 లక్షల మంది కార్యకర్తలు పాల్గొనేవారని, ఈ మహానాడును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో డిజిటల్, హైబ్రిడ్ పద్ధతిలో క్లస్టర్లుగా ఏర్పాటు చేసి నిర్వహించగా 17 లక్షల మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నమోదు చేసుకొని హాజరై ప్రపంచ రికార్డ్ సృష్టించారని. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితో, సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా మంత్రి నారా లోకేష్ మహిళలకు ఈ మహానాడు వేదిక ద్వారా 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని ప్రకటించడం మహిళా లోకం తరతరాలుగా గుర్తుండే సంఘటన అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కొందరు వైసీపీ గొడ్డలి పార్టీ నాయకులు మహిళలకు రాజకీయాలు ఎందుకు అంటున్నారని, వారికీ బుద్ధి వచ్చేలా, మహిళలు కేవలం ఓట్ల కోసం కాకుండా, నాయకత్వంగా రానించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటించారన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్ టీ ఆర్ మహిళల కోసం టీడీపీని స్థాపించానన్నారని, మొట్టమొదట తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ నెలకొల్పి ఎన్ టీ ఆర్ మహిళల ఉన్నత చదువులకు బాట వేశారని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక పురోగతికి పొదుపు ఉద్యమం చేపట్టి రాష్ట్రంలో 12 లక్షల డ్వాక్రా సంఘాలు, కోటి మందికి పైగా సభ్యులతో, డ్వాక్రా రుణాలు, వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పిస్తూ మహిళా పారిశ్రామికవేత్తలుగా తయారు చేసి దేశంలోనే డ్వాక్రా సంఘాల్లో ఆదర్శ రాష్ట్రంగా సీఎం చంద్రబాబు నిలిపారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మహిళా చదువు కుటుంబ ఆర్థికాభివృద్ధికి ధోహద పడితే, మహిళలకు రాజకీయ నాయకత్వం అప్పగిస్తే మహిళా శక్తి చూపి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని మంత్రి నారా లోకేష్ ఉద్దేశ్యమని, మహిళల గౌరవాన్ని పెంపొందించేలా ఈ టీడీపీ మహానాడు నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాత ఎన్ టీ ఆర్, తండ్రి చంద్రబాబు ఆదర్శ బాటలో మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటన చేసి మహిళా పక్షపతిగా నిలిచారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు జగ్గంపేట పోలీసుల "ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం




కాకినాడ జిల్లా జగ్గంపేట మే 30 నేటి శుభోదయ:పోలీసులు రాత్రి వేళల్లో నిద్రమత్తు కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వినూత్నంగా "ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లను నిద్రమత్తు నుంచి మేల్కొల్పి, ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించే ప్రయత్నం చేస్తున్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ ఏ.బి.జి. తిలక్ పర్యవేక్షణలో, జగ్గంపేట సీఐ తిరుపతిరావు సూచనల మేరకు జగ్గంపేట ఎస్సై రఘునాథరావు సిబ్బందితో కలిసి హైవేల వెంట రాత్రి గస్తీ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా అటుగా వెళ్లే లారీలు, ట్రావెల్స్ బస్సులు, కార్లు వంటి సుదూర వాహనాలను ఆపి, డ్రైవర్లతో స్వయంగా నీటితో ముఖం కడిగించి నిద్రమత్తును తగ్గిస్తున్నారు. అనంతరం డ్రైవర్లకు రహదారి భద్రతపై సూచనలు అందించి, సురక్షితంగా గమ్యస్థానాలకు పంపిస్తున్నారు.అర్ధరాత్రి తర్వాత సుదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లలో నిద్రమత్తు, అలసటను పోగొట్టడం ద్వారా ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎస్సై రఘునాథరావు తెలిపారు.ఈ వినూత్న కార్యక్రమంపై ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ జగ్గంపేట పోలీసులను అభినందిస్తున్నారు.

## రైతుల పంటలకు మద్దతు ధరల పెంపు మోసపూరితం

**- ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు 20 శాతం పెంచి, పంటల మద్దతు ధరలు 8 శాతం మాత్రమే పెంచుతారా- బుట్టాయగూడెంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మద్దతు ధరల కేంద్ర ఉత్తర్వులు కాపీలు దహనం, రైతులు నిరసన**



బుట్టాయగూడెం, నేటి శుభోదయ ::: రైతుల పంటలకు మద్దతు ధరల పెంపు మోసపూరితమని, ఎరువులు, పెట్రోల్,డీజిల్ ధరలు 20 శాతం పెంచి పంటల మద్దతు ధరలు కేవలం 8 శాతం మాత్రమే పెంచి కేంద్ర ప్రభుత్వం రైతులను మోసగించిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. శనివారం బుట్టాయగూడెంలోని ప్రభుత్వం ఆసుపత్రి సెంటర్ లో కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల ఉత్తర్వుల కాపీలను దహనం చేసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వం 14 వ్యవసాయ పంటలకు మద్దతు ధరలు ప్రకటించిందన్నారు. కనిష్టంగా వరికి కిలోకు రూ.0.72పైసలు,మొక్కజొన్నకు కిలోకు రూ. 0.10 పైసలు ఇలా 1 శాతం నుండి 8 శాతం వరకే పెంచారని చెప్పారు. వ్యవసాయ పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచుతూ చేసిన నిర్ణయం రైతులను మరోసారి మోసం చేసేదిగా ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల పెట్టుబడిపై 50 శాతం ఆదాయం కలిపి ఈ ధరలు నిర్ణయించినట్లు రైతులకు ఈ మద్దతు ధర పెద్ద ఊరట ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఇంతకు మించిన దగా మరొకటి లేదని విమర్శించారు. కాంప్లెక్స్ ఎరువుల పైన ఒక్కొక్క బస్తాకు సగటున రూ.200 నుండి రూ.300 వరకు ధరలు పెంచుకునేందుకు ఎరువుల కంపెనీలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని చెప్పారు. ఎరువుల ధరలు సుమారు 15 నుండి 25శాతం వరకు ఎరువుల ధరలు పెరిగాయన్నారు. రైతులు పండించిన వ్యవసాయ పంటల పైన కేవలం 1 శాతం నుండి 8 శాతం వరకు మాత్రమే ధరలు పెంచుతూ పెట్టుబడి ఖర్చులపై 50 శాతం అదనంగా ధర నిర్ణయించినట్లు చెప్పడం రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.స్వామినాథన్ కమిషన్ సూచించినట్లుగా సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయం పై 50 శాతం అదనంగా కలిపి (సి2ం50 శాతం ) అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని, ధరలు నిర్ణయానికి పరిమితం కాకుండా అవి అమలు చేసి రైతుల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2025 - 26వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు మొక్కజొన్న, వరి, పత్తి, జొన్నలు, కందులు, మినుములు వంటి ఏ పంటలకు అమలు కాలేదని ఈ ఖరీఫ్ సీజన్లోనైనా కేంద్ర ప్రభుత్వం రైతులకు పంటల మద్దతు ధరల అమలు కోసం తగు చర్యలు చేపట్టాలని కోరారు. రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ పంటల మద్దతు ధరలను పునః సమీక్షించి డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కలిపి ధరలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. పెంచిన ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోర్స జలపాలు, సిరి బత్తుల సీతారామయ్య, వెట్టి వీరయ్య, బాలరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు మద్దతుగా పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో భారీ మహిళా ర్యాలీ

**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు కు పాలాభిషేకం**




పుట్టపర్తి, నేటి శుభోదయ ::: తెలుగుదేశం పార్టీ మహానాడులో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తూ శనివారం పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో భారీ మహిళా ర్యాలీ నిర్వహించారు.పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు వందలాది మంది మహిళలతో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను తో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని నినాదాలు చేస్తూ మహిళలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. థాంక్యూ చంద్రబాబు సార్, థాంక్యూ లోకేష్ సార్ అంటూ మహిళలు నినాదాలు చేపట్టారు.అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ వద్ద మహిళలు "థాంక్యూ సీఎం చంద్రబాబు సార్, థాంక్యూ లోకేష్ సార్..." అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వీట్ ,కారాలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మహిళలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మరింత సాధికారత కల్పించాలనే లక్ష్యంతో టీడీపీ మహానాడులో




33 శాతం రిజర్వేషన్ తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల అభివృద్ధి, భద్రత, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ ,తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు ఏడాదికి 15000 తల్లి ఖాతాలో డబ్బులు జమ, ప్రతి సంక్షేమ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక లబ్ధి, ఆర్థిక సాధికారత కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి చర్యలు మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మహిళా సంఘాల నాయకులు రామసుబ్బమ్మ, పద్మావతి, తులసమ్మ, లావణ్య, సుభాషిని, మాధవి, రాధ, శ్రీదేవి, జ్ఞాన దీపిక, షమీం, రంగమ్మ, స్నేహలత, ఉమామహేశ్వరి భారీ సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపండి**

**- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి అర్జీకి సత్వర పరిష్కారం చూపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులతో కలిసి ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, అధికారులు స్పందనతో పనిచేసి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని బాధ్యతగా తీసుకుని, నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్, శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు,పిసి గంగన్న, సాలెక్కగారి శ్రీనివాసులు, కృష్ణ ప్రసాద్ , నాగరాజు ,అంబులెన్స్ రమేష్ , చింతా దామోదర్, శుభ చంద్ర , అబ్బాస్ ఖాన్,కూటమి నాయకులు నాగరాజు ,టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఉచిత రేషన్ పొడిగింపుపై ధనిశెట్టి హర్షం




ఒంగోలు, నేటి శుభోదయ ::: తెల్ల రేషన్ కార్డు దారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వం దేశమంతటా తెల్లరేషన్ కార్డులు ఉన్న వారందరికీ నెల నెలా ఉచితంగా పంపిణీ చేసే బియ్యం పథకాన్ని మరో ఐదు సంవత్సరాలు పొడిగించిందని బీజేపీ ప్రకాశం జిల్లా మీడియా కన్వీనర్ ధనిశెట్టి రామునాయుడు తెలిపారు. పేద ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని కోట్లాది పేదలకు ప్రయోజనం చేకూరనున్నదన్నారు. ఐదు సంవత్సరాలు అనగా 2031 మార్చి వరకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందజేయాలని నిర్ణయించారన్నారు. దీనివల్ల 81.35 కోట్ల మంది పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు.కరోనా కారణంగా 2020లో ఉచిత బియ్యం పంపిణీ ప్రారంభించిందన్నారు. ఏ నిరుపేదా ఆకలితో అలమటించరాదనే సదుద్దేశంతో అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 5 కేజీలు చొప్పున బియ్యం అందజేస్తూ వచ్చిందన్నారు. ఇదే పథకాన్ని మరో ఐదు సంవత్సరాలుపొడించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు. అంత్యోదయ అన్న యోజన పథకం కిందకు వచ్చే కుటుంబాలకు నెలకు 35 కిలోలు, మిగిలిన వారికి నెలకు 5 కిలోల చొప్పున ఉచితంగా ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా సరఫరా చేస్తారన్నారు. ఒక కేజీ బియ్యమునకు కేంద్ర ప్రభుత్వం 41.73 రూపాయలు భరాయిస్తున్నదని అంటే ఒక ఇంటికలో నలుగురు ఉంటే 20 కేజీల బియ్యముకు సరాసరి 850 రూపాయలు పై మాటే ఖర్చు చేస్తున్నదని వివరించారు.ప్రజలకు ఉచితంగా బియ్యం ఇస్తున్న భారత దేశ ప్రధాని మంత్రి ఫోటో రేషన్ షాప్ ముందు లేకపోవడం చాలా విచారకరం, అంటూ ఇక మీదట అయినా కూటమి నాయకులు ప్రతి రేషన్ షాప్ వద్ద ప్రధాని చిత్రం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ధనిశెట్టి తెలియచేశారు.

## 4వ తరగతి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తా

**- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**




పుట్టపర్తి, నేటి శుభోదయ ::: 4వ తరగతి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం పుట్టపర్తిలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఏపీ ఆర్‌డబ్ల్యూఎస్ 4వ తరగతి ఉద్యోగుల సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ఏజెన్సీల ద్వారా ఉద్యోగులకు అందుతున్న వేతనాల్లో కోతలు లేకుండా, ప్రతి నెల సక్రమంగా జీతాలు అందే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు .అలాగే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎంఎల్ఏ పల్లె సింధూర పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని, ఈ అంశంపై కూడా ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ ,మల్లేష్ ,చంద్రశేఖర్ ,కిష్టప్ప , రమేష్, శౌంటి కామేశ్వరరావు ,కుమార్ తోపాటు తమ సమస్యలు, డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రభుత్వం పరిశీలించేలా



చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.పుట్టపర్తిలో అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. పుట్టపర్తిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆహారాన్ని తనిఖీ చేశారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనాన్ని అందించే బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేదలకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని వారు కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.అనంతరం పుట్టపర్తి ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కొత్తచెరువు చెందిన విజయభాస్కర్ చౌదరి కి రూ. 6 లక్షలు, ఒడిసి కి చెందిన పిట్ట ప్రభాకర్ రెడ్డికి 1లక్షా 60 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చెక్కులను ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పేదకుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థికంగా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

## జూన్ 1న డీఎస్సీ అవకతవకలపై పాడేరులో యువజన విభాగం ఆందోళన

**వైఎస్సార్సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు**



గూడెం కొత్త వీధి,నేటి శుభోదయ,మే 30:రాష్ట్రంలో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియను కూటమి ప్రభుత్వం దగా డీఎస్సీగా మార్చిందని అందుకు నిరసనగా జూన్ 1న పాడేరులో నిర్వహించనున్న భారీ నిరసన ర్యాలీ, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ యువజన విభాగం పాడేరు నియోజకవర్గ అధ్యక్షుడు లమ్మసింగి రమేష్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గబ్బాడి శేఖర్ పిలుపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల్లో భారీ ఎత్తున అవకతవకలు, కుంభకోణాలు జరిగాయని ఆరోపిస్తూ హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర దర్యాప్తు సంస్థతో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో జూన్ 1న ఉదయం పాడేరు వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం పాల్గొంటారని తెలిపారు.పాడేరు, అరకు నియోజకవర్గాల పరిధిలోని మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువత హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు రమేష్ పేర్కొన్నారు.

## గాడాలలో షిరిడి నగర్ లేఔట్ కి ఆనుకొని అక్రమంగా ఏర్పాటు చేస్తున్న లేఅవుట్ రోడ్ల పై చర్యలు తీసుకోండి..!

**జిల్లా ఉన్నతాధికారులకు మరో సారి ఫిర్యాదు చేసిన మాజీ ఉపసర్పంచ్ శ్యామలరావు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలంగాడాలలో షిరిడి నగర్ లేఅవుట్ పక్కన ఏర్పాటు చేస్తున్న లేఅవుట్ సంబంధించి అక్రమ రోడ్లపై చర్యలు తీసుకోవాలని షిరిడి నగర్ అసోసియేషన్ తరపున గాడాల మాజీ ఉప సర్పంచ్ సుతాపల్లి శ్యామలరావు జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులకు మరోసారి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి స్థానిక మీడియాకు సదరు పత్రాలను శ్యామల రావు అందజేశారు. చాలా కాలం క్రితం 27.65 ఎకరాలలో ఏర్పాటు చేసినటు వంటి 'షిరిడి నగర్ లేఅవుట్' పక్కన సతీష్ మరియు ఇతరులు ఇల్లిగల్ రోడ్స్ నిర్మాణం చేస్తున్నట్లు...

## కుళ్లిన చేపల వ్యర్థాలతో దుర్వాసన.. చర్యలు కోరుతున్న ప్రజలు



గూడెం కొత్తవీధి,నేటి శుభోదయ,మే 30:మండలంలోని ఆర్.వి. నగర్ జీకే వీధి మధ్య ప్రధాన రహదారి మార్గంలో రోడ్డు పక్కన విచ్చలవిడిగా చెత్తాచెదారం, చేపల వ్యర్థాలు పారబోస్తుండటంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసనతో నిండిపోయింది. నిత్యం వాహనాలు, పాదచారులు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారి ప్రస్తుతం కాలుష్యానికి కేంద్రంగా మారింది.ఇదే మార్గంలో మండల కేంద్రానికి మండలాధికారులు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రోడ్డు పక్కన పడేస్తున్న కుళ్లిన చేపల వ్యర్థాల కారణంగా ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండ తీవ్రతకు వ్యర్థాలు మరింత కుళ్లిపోవడంతో ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పంచాయతీ అధికారులు, స్థానిక సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తక్షణమే స్పందించాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు. రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఇకపై అక్కడ చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే వ్యర్థాలు పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకుని జరిమానాలు విధించాలని కోరుతున్నారు.

# గిరిజన ప్రాంతాల సేవలకు గుర్తింపు..

**దుమంతి సత్యనారాయణకు ఘన సన్మానం**



గూడెం కొత్త వీధి,నేటి శుభోదయ,మే 30 గిరిజన ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న దుమంతి సత్యనారాయణ (రెవెన్యూ ఉద్యోగి)కు అరుదైన గౌరవం లభించింది. జన్ జాతీయ గరిమా ఉత్సవ్--2026లో భాగంగా గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ, భారత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విశాఖపట్నంలోని ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాణి మందా చేతుల మీదుగా దుమంతి సత్యనారాయణకు మోమెంటో అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 20 మంది సేవకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న దుమంతి సత్యనారాయణ ఇప్పటివరకు రాష్ట్ర స్థాయిలో మూడు, జాతీయ స్థాయిలో నాలుగు అవార్డులు అందుకుని తన సేవలకు గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని సన్మాన గ్రహీతలను అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణ కు చర్యలు శూన్యమే

**– అక్రమంగా మట్టి, గ్రానైట్ తరలింపు పై మైనింగ్ శాఖ మౌనమేల – అన్ని అర్ధరాత్రి దాటాకనే అక్రమంగా తరలింపు– వివరణ కోరిన సమాధానం నిల్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన ఆ మైనింగ్ శాఖ జిల్లా అధికారిగా విధుల్లో చేరిన నాటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా పరిరక్షణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. పేరుకే నిజాయితీ ఆఫీసర్ చేసే పనులన్నీ అక్రమ పద్ధతులే అని ఆ శాఖ సిబ్బందే చర్చించుకోవడం ఇప్పుడు ఖమ్మం జిల్లాలో హాట్ టాపిక్ గా మారుతోంది. తమ కుటుంబం అంతా ఉద్యోగుల ఫ్యామిలీ అంటునే చేయాల్సిన పనుల్ని చక్కబెట్టే ప్రయత్నం చాటు మాటుగా చేయడం ఆయనకు షరా మామూలే అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఖమ్మం రూరల్, అర్బన్, వైరా, మధిర, చింతకాని, బోనకల్లు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, కొణిజర్ల, కారేపల్లి, కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మట్టి మాఫీయా వ్యాపారులకు వరంగా ఆ వ్యాపారం కలిసి వస్తోంది. ఖమ్మం జిల్లాలో నిత్యం కోట్ల రూపాయల విలువైన మట్టి ని అక్రమంగా తరలిస్తున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులది. ఆయా గ్రామలలో అధికార, ప్రతి పక్ష పార్టీలకు చెందిన నాయకులే కూడా గట్టుకొని ఇదే తరహాలోనే కొత్తగా రూపుదిద్దుకుంటున్న మట్టి మాఫియా డాన్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసే నాధుడే కరువయ్యాడు అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మధిర పరిధిలో గల మడుపల్లి చెరువు నుండి రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కల్లూరు మండల పరిధిలోని అనేక గ్రామాల్లో మట్టి మాఫీయా వ్యాపారులు రెచ్చిపోయి మట్టిని అక్రమంగా తరలిస్తున్న కనీసం దాడులు చేసిన పాపాన పోలేదు. అక్కడ కూడా మాజీ ప్రజాప్రతినిధులంతా కలిసి అధికార పార్టీ రాష్ట్ర స్థాయిలో ఉన్న నేత కన్ను సన్నలలో మట్టిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తరలింపు చేసి అతి తక్కువ కాలంలోనే కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కూడా బెట్టుకోవడం జరిగింది. అక్కడి వ్యక్తులు లారీలు, టిప్పర్, ట్రాక్టర్ లను పదుల సంఖ్యలో కొనుగోలు చేసి తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇదంతా జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని విషయం అని చెప్పక తప్పదు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని ఆంధ్ర ప్రాంతానికి తరలింపు చేస్తున్న ఏ ఒక్క రోజు కూడా వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు స్పందించక పోవడం శోచనీయం. ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు మట్టి అక్రమంగా రవాణా దారులకు, గ్రామస్తులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న వారి పట్ల స్పందించక పోవడం శోచనీయం. ఇటీవల మడుపల్లి చెరువులో నుంచి ఆంధ్ర ప్రాంతానికికి అడ్డగోలుగా మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియా, గత మూడు రోజుల నుంచి గ్రామస్తులు వద్దు అని చెబుతున్నా వినకుండా మట్టిని తరలిస్తున్న ఊర్లో కొంతమంది మనుషులు ఊరిలో రోడ్లకే పర్మిషన్ ఇవ్వని అధికారులు రాత్రి వేళలో ఆంధ్ర ప్రాంతానికి మట్టిని తోలించేందుకు ఎలా పర్మిషన్ ఇచ్చారు. ట్రాక్టర్లను అడ్డుకొని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు. అధికారులు వెంటనే స్పందించి చర్య తీసుకోవాలని కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న మట్టి గ్రానైట్ అక్రమ తరలింపు పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఈ తరలింపు పై సంబంధించిన అధికారులను వివరణ కోరగా కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేసిన పాపాన పోలేదు. జర్నలిస్టలకే స్పందించని అధికారులు మామూలు ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు అనే అనుమానం కలగమానదు. ఇలాంటి అధికారులకు మంత్రులే సమాధానం చెప్పాలి అని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# మంత్రాలయం వద్ద విషాదం

**–తుంగభద్ర నదిలో ఐదుగురి గల్లంతు**




మంత్రాలయం, మే 30 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) కర్నూలు జిల్లా మంత్రాలయం వద్ద విషాదం చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీష్ (35), మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర (25), ధను (23), ఉరవకొండకు చెందిన సంధ్య (22) నదిలో గల్లంతైన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది.మంత్రాలయంలోని ఓ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు, పూజ అనంతరం సమీపంలోని తుంగభద్ర నదికి వెళ్లి ఈతకు దిగినట్లు సమాచారం. నీటి లోతు అంచనా వేయకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది.ఈ ఘటనలో ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. గల్లంతైన మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# ‘2027 గోదావరి పుష్కరాల ఘాట్ల అభివృద్ధికి రూ. 58 కోట్లతో ప్రతిపాదనలు’

**– ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ’ – మునికూడలి ఘాట్‌ను ‘మోడల్ ఘాట్’గా తీర్చిదిద్దనున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. –జల వనరుల శాఖ అధికారులతో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఉన్నత స్థాయి సమీక్ష.**





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని సీతానగరం మండలంలోని గోదావరి ఘాట్లకు యాత్రికులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని, కొత్త ఘాట్ల నిర్మాణంతో పాటు ప్రస్తుతం ఉన్న ఘాట్లను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయనున్నట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. శుక్రవారం రాజానగరంలోని కార్యాలయంలో జల వనరుల శాఖ అధికారులతో ఆయన ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ...నియోజకవర్గ పరిధిలోని నీటి పారుదల, కాలువలు మరియు పుష్కర ఘాట్ల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.సీతానగరం మండలంలో రూ. 58 కోట్ల అంచనా వ్యయంతో 354 మీటర్ల మేర మొత్తం 13 ఘాట్లను అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుత ఘాట్ల ఆధునీకరణ ప్రస్తుతం ఉన్న 5 ఘాట్లను రూ. 2.46 కోట్లతో పునరుద్ధరిస్తారు. మరో 3 ఘాట్లను రూ. 1.09 కోట్లతో విస్తరించడం జరుగుతుంది. రూ. 5.83 కోట్ల అంచనా వ్యయంతో కొత్తగా మరో 8 ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

**మునికూడలి ఘాట్ ‘మోడల్ ఘాట్’గా మార్పు :**

మునికూడలి పుష్కర్ ఘాట్‌ను ఒక అద్భుతమైన ‘మోడల్ ఘాట్’గా అభివృద్ధి చేయాలని గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడించారు. దానికి అనుగుణంగానే తగిన ప్రతిపాదనలను వేగంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, బొబ్బిలంక గ్రామంలో అఖండ గోదావరి ఎడమ గట్టు అభివృద్ధి కొరకు రూ. 117 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు సాగునీటి సమస్యలపై ఎమ్మెల్యే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తొర్రిగడ్డ పంపింగ్ స్కీమ్: రూ. 44 లక్షలతో చేపట్టాల్సిన తొర్రిగడ్డ పంపింగ్ స్కీమ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. రామవరపు ఆవ నుంచి చెరుకు ఆవ మీదుగా కూనవరం డ్రెన్‌ను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు తెలిపారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద చినకొండేపూడి పరిధిలో పైప్‌లైన్ పైకి లేచిపోవడం వల్ల 100 ఎకరాల వ్యవసాయ భూమి పాడైపోయింది. దీనికి సంబంధించి తక్షణమే అంచనాలు తయారు చేసి ఇస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పల్లకడియం రైతుల ఇబ్బందులను తొలగించేందుకు వెంకట నగరం పంపింగ్ స్కీమ్ ద్వారా నాలుగు చెరువులకూ సాగునీరు అందిస్తాం. ఇందుకోసం 1.5 కిలోమీటర్ల మేర కాలువను అభివృద్ధి చేయాల్సి ఉంది. ఊర చెరువు పనులను త్వరలోనే చేపట్టి కనుపూరు ప్రాంత రైతులకు పూర్తి స్థాయిలో మేలు చేకూరుస్తాం. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జైకా నిధుల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో చాగల్నాడు, పుష్కర తదితర సాగునీటి పథకాల ప్రగతిపై కూడా ఆయన సమగ్రంగా సమీక్షించారు.ఈ సమావేశంలో జల వనరుల శాఖ అధికారులు, ఇంజనీర్లు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ‘బత్తుల’ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు..!!

**– జనసేన ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటన..!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సమక్షంలో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై కోరుకొండ కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే బలరామకృష్ణ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్



ఆశయాలు మరియు పార్టీ ప్రణాళికలకు ఆకర్షితులై ముఖ్య నాయకులు పార్టీలో చేరడం చాలా సంతోషకరమన్నారు. సామాజిక న్యాయం మరియు ప్రతి ఒక్కరి సంక్షేమం ధ్యేయంగా జనసేన పార్టీ కృషి చేస్తుందని, కొత్త నాయకుల చేరికతో మండలంలో పార్టీ మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**- పార్టీలో చేరిన ముఖ్య నాయకుల వివరాలు -**

జిల్లా ప్రెసిడెంట్ తూరపాటి వెంకటేశులు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెన్నూరి రామస్వామి, జిల్లా సెక్రటరీ – 1 వానరాశి యాదగిరి, జిల్లా సెక్రటరీ – 2 రామిశెట్టి గణేష్, దివాన్ చెరువు ప్రెసిడెంట్ తూరపాటి గణపతి, సెక్రటరీ వానరాశి యాదగిరి, కోరుకొండ ప్రెసిడెంట్ తూరపాటి లోవరాజు, కోరుకొండ సెక్రటరీ పేర్ల రాంబాబు , ముఖ్య నాయకులు తూరపాటి వెంకన్న, వానరాశి వెంకటేశులు, చెన్నూరి గన్నియ్య, చెన్నూరి రామస్వామి, తూరపాటి గణపతి, పేర్ల శ్రీను, వానరాశి సుధాకర్, వానరాశి శ్రీను, కళ్యాణం నూకరాజు, కడమంచి రాజు, పేర్ల పాపారావు, వానరాశి లోవరాజు, చెన్నూరి వెంకటరమణ, వానరాశి ఈశ్వరావు, వానరాశి పెంటయ్య, వానరాశి వెంకటస్వామి, చెన్నూరి రాజు, తూరపాటి దుర్గారావు, చెన్నూరి మారిడియ్య, కడవంచి సాయి, కళ్యాణి నగేష్, తూరపాటి వెంకటేశులు, దేవరపల్లి వెంకన్న, మొర్తి పెద్దరాయుడు, దేవరపల్లి పోసియ్య, ప్రసాదం శంకరం, తూరపాటి లోవరాజు, కళ్యాణం కృష్ణ, ప్రసాదం రాజు, రామిశెట్టి గణేష్, పేర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అడపా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అడ్డాల శ్రీనివాస్, బదిరెడ్డి దొర, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**–ఉపాధి కూలీలతో మమేకమైన ఎమ్మెల్యే కిలోమీటర్ నడిచి పూడిక తీత పనులు పరిశీలన–వర్షాలకు ముందే ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలి**



గుడ్లవల్లేరు మే 30 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కాలువలు అభివృద్ధి చేస్తున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శ్రీ జనార్ధన స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలన్నారు.గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలోని పోల్ రాజ్ పంట కాలువలో జరుగుతున్న ఉపాధి హామీ పూడిక తీత పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పరిశీలించారు పనులు జరుగుతున్న కాలువ వెంబడి కిలోమీటర్ మేర అధికారులు, కూటమి నాయకులతో కలిసి నడుస్తూ, ఉపాధి హామీ కూలీలను ఆప్యాయంగా పలకరించారు.కూలీలకు అభివాదాలు చేస్తూ ఫేస్




రికగ్నిషన్ హాజరులో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొంచెం ఆలస్యం అవుతున్నా అందరికీ హాజరు నమోదు అవుతుందని కూలీలు తెలిపారు. ఎండల్లో జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలంటూ కూలీలకు ఎమ్మెల్యే సూచించారు.కాలువ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, వర్షం కురిస్తే అవాంతరాలు వస్తాయా అని అధికారులను ఆరా తీశారు. సమీప పొలాల్లో ట్రాక్టర్‌తో దుక్కు దున్నుతూ వ్యవసాయ పనులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని శ్రీ జనార్ధన స్వామి వారి దేవస్థాన నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ముందుగా దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించగా, ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు నూతన కమిటీ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూఉపాధి హామీ పథకం పేదలకు వరం లాంటిదన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలకు మంచినీరు, నీడ, ప్రథమ చికిత్స కిట్లు అందేలా చూడాలన్నారు. ఫేస్ రికగ్నిషన్‌లో సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాలువ పనులు నాణ్యతతో చేపట్టాలనీ,వర్షాకాలం ముందే పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందించగలమన్నారు.శ్రీ జనార్ధన స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల కమిటీ పారదర్శకంగా, భక్తులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనీ, దేవుడి ఆశీస్సులతో మన నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి” అని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.దేవస్థాన కమిటీ చైర్మన్ గా బెజవాడ నెహ్రూ బాబు, సభ్యులుగా చింతజల్ల లీలా మురళి కృష్ణ, కానూరి పుష్పలత, మేడూరి కోటేశ్వరరావు, ఎర్రం శెట్టి రమాదేవి, కూనపరెడ్డి శ్రీనివాసరావు, మేడూరి శ్రీదేవి, ఊరి లక్ష్మి, రోమిచర్ల మూర్తి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, పామర్తి సత్తిబాబు, గ్రామ నాయకులు ఆంజనేయులు, కళ్యాణ్ కృష్ణయ్య,పి. యేసు కుమార్, జనసేన కృష్ణాజిల్లా కార్యదర్శి పేర్ని జగన్,బెజవాడ నెహ్రూ, పేర్ని బాబురావు, సాయన సుధాకర్, కూనపురెడ్డి నాగరాజు, సాయన శ్రీను, దామోదరరావు, మహేష్, సూరిశెట్టి హరిబాబు,అధికారులు, కూటమి నాయకులు, టీడీపీ శ్రేణులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కారుణ్య హృదయంతో సేవా దృక్పథం అలవర్చుకోవాలి

**– మరియ తల్లి స్ఫూర్తితో మరియదళం సేవలు అందించాలి – ప్రభువు చూపిన మార్గం అందరికీ అనుసరణీయం ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: దైవమాత మరియతల్లి స్ఫూర్తితో కారుణ్య హృదయంతో సేవా దృక్పథం అలవర్చుకోవాలని భక్తులకు ఉమ్మడి జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పిలుపునిచ్చారు. పాలేరు లో అద్భుతాల మేరీమాత పుణ్యక్షేత్రం మహోత్సవాల ముగింపు వేడుకలలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని దైవ సందేశాన్ని అందించారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ ఆధ్వర్యంలో తొలుత మరియతల్లి తేరుప్రదక్షిణ కన్నుల పండుగగా జరిగింది. కోలాట బృందం, డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలతో మరియతల్లి స్వరూపంతో పాలేరులో నేత్రపర్వంగా మరియతల్లి తేరుప్రదక్షిణ జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఈ మరియతల్లి తేరుప్రదక్షిణలో పాల్గొని బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించిన అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ మరియతల్లి అందించిన స్ఫూర్తితో భక్తులు సేవలందించాలని కోరారు. పాలేరు పుణ్యక్షేత్రం కేంద్రంగా మరియదళం ఉమ్మడి జిల్లాలో ప్రత్యేకంగా సేవలు అందించేందుకు ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఏసుప్రభు చూపిన మార్గం అందరికీ అనుసరణీయం అని తెలియజేశారు. క్షమా, సమాధానం, పరోపకార లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలియజేశారు. కారుణ్య హృదయంతో తోటివారిపట్ల ఆత్మీయతతో మెలగాలని కోరారు. పాలేరులో 76 అడుగుల మేరీమాత స్వరూపం ఆసియా ఖండంలోనే ప్రసిద్ధి చెందడం, ఈ పుణ్యక్షేత్రంలో విశ్వాసులకు మరియతల్లి ఎన్నెన్నో అద్భుత క్రియలతో ఆశీర్వాదాలను అందించారని పేర్కొన్నారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ మాట్లాడుతూ పాలేరు పుణ్యక్షేత్రం లో ఎన్నెన్నో అద్భుతాలు జరిగాయని ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని భక్తితో ప్రార్థనలు చేసినవారికి మరియతల్లి ఎన్నెన్నో ప్రయోజనాలను అందించారని తెలిపారు. ఇటీవల ఒక మహిళా భక్తురాలికి 21 సంవత్సరాల తర్వాత పండంటి బిడ్డను మరియతల్లి అందించడం అద్భుత ప్రక్రియ అని తెలిపారు. ఇటువంటి అద్భుతాలు ఈ పుణ్యక్షేత్రంలో ప్రతిభక్తునికి సంతృప్తినిచ్చాయని తెలియజేశారు. అనంతరం ఆధ్యాత్మిక , సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ నందిగామ మారియో, బ్రదర్ బాలరాజు, ఫాదర్ కొరివి థామస్ , ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మత గురువులు, సిస్టర్స్ , బ్రదర్స్, విశ్వాసులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉపాధ్యాయులంతా టెట్ పాసవ్వాల్సిందే

-అన్ని రివ్యూ పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు

-టెట్ అర్హత గడువు రెండేళ్ల నుంచి మూడేళ్లకు పొడిగింపు

విజయవాడ, మే 30 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రభుత్వ ఉపాధ్యాయులంతా టెట్ రాసి నిర్ణీత సమయంలో అర్హత సాధించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. విద్యా హక్కు చట్టం అమల్లోకి రాకముందు నియమితులై, ఇంకా ఐదేళ్లకుపైగా సర్వీస్ ఉన్న టీచర్లు రెండేళ్లలోపు తప్పనిసరిగా టెట్ పాస్ కావాలని 2025 సెప్టెంబరు 1న తాను ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ వివిధ ఉపాధ్యాయ సంఘాలు దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. అయితే టెట్ అర్హత సాధించడానికి వారికి ఇదివరకు ఇచ్చిన రెండేళ్ల గడువును మూడేళ్లకు పెంచింది. అంటే ఇదివరకు 2027 ఆగస్టు 31 వరకు విధించిన గడువును ఇప్పుడు 2028 ఆగస్టు 31కి పొడిగించింది. ఈ ఒక్క ఉపశమనం మినహా పాత తీర్పు అంతా యథావిధిగా అమలులో ఉంటుందని జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ మన్మోహన్లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఇచ్చిన తీర్పులో పేర్కొంది.

# చిన్న కొండేపూడి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ వెదుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవశీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 'రూడా' చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ 'బొడ్డు'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ వెదుళ్ళమ్మ అమ్మవారి జాతర జాతర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.





ఈ జాతర కార్యక్రమంలో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ వెదుల్లమ్మ అమ్మవారిని వెంకటరమణ చౌదరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జాతరను పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తీన్మార్ దప్పుల వాయిద్యాలు, గరగ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. కాగా నిర్వాహకుల కోరిక మేరకు అమ్మవారి గరగ ను వెంకట రమణ చౌదరి కొద్దిసేపు భక్తి శ్రద్ధలతో తల పైన పెట్టుకున్నారు. గ్రామస్తులకు, భక్తులకు ఉత్సాహాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఇంద్రకీలాద్రిపై నృత్య నిరాజనం.. భక్తులను ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన



విజయవాడ, మే 30 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం సాయంత్రం నిర్వహించిన 'ధర్మపథం' సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.విజయవాడకు చెందిన 'ముద్ర కూచిపూడి డాన్స్ ఇనిస్టిట్యూట్' కళాకారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్య రూపకాలు ఇంద్రకీలాద్రిపై భక్తి భావాన్ని పెంపొందించాయి.ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నాట్య గురువులు భాగవతుల శైలజ ఆధ్వర్యంలో నాట్యమయూరాలు వేదికపై పలు ఆధ్యాత్మిక అంశాలను అద్భుతమైన ముద్రలు, లయబద్ధమైన పాదఘట్టనలతో ఆవిష్కరించారు.గణపతి తాళం: విఘ్నేశ్వరుని స్తుతిస్తూ సాగిన ప్రార్థనా నృత్యంతో కార్యక్రమం ప్రశస్తంగా ప్రారంభమైంది.శివాష్టకం: పరమశివుని వైభవాన్ని, తాండవ స్వరూపాన్ని ప్రతిబింబిస్తూ కళాకారులు చేసిన అభినయం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.అయిగిరి నందిని: మహిషాసుర మర్దినిగా వెలసిన అమ్మవారి రౌద్ర, కరుణా రసాలను భక్తి శ్రద్ధలతో నృత్య రూపంలో ప్రదర్శించి భక్తుల ప్రశంసలు అందుకున్నారు.ముద్దుగారే యశోద: అన్నమాచార్య కీర్తనకు అనుగుణంగా బాలకృష్ణుని లీలలను నృత్య రూపంలో ఎంతో సుందరంగా ప్రదర్శించారు.అమ్మవారి సన్నిధిలో అంకితభావంతో ప్రదర్శన ఇచ్చిన నాట్య గురువు భాగవతుల శైలజను, వారి బృంద సభ్యులను దేవస్థాన అధికారులు మర్యాదలతో సత్కరించి, అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

# ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 30 (నేటి శుభోదయ):- జాతీయ విపత్తు నిర్వహణ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ (చీణవీజుఔ) జారీ చేసిన వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో విజయవాడ నగరంలో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున శనివారం సాయంత్రం 4 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్ని శాఖాధిపతులు, జోనల్ కమిషనర్లు, వార్డు స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నగరంలో వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్టార్మ్ వాటర్ డ్రైయిన్లు, కాలువలు, కల్వర్టులు, అవుట్‌ఫాల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూసుకోవాలని, ఎక్కడైనా అడ్డంకులు ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు.నగరంలోని లోతట్టు ప్రాంతాలు, వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అవసరమైతే ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్య సేవలు, ఆహారం తదితర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఎస్టేట్, సంబంధిత అధికారులకు సూచించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కొండ ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాలు, వాగులు, కాలువల పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.నగరంలో భారీ వృక్షాలు కూలిపోకుండా ముందస్తుగా ప్రమాదకర కొమ్మలను తొలగించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్)ను ఆదేశించారు. అలాగే ఎక్కడైనా వృక్షాలు నేలకొరిగిన పక్షంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.పట్టణ ప్రణాళిక శాఖ అధికారులు నగరంలోని హోర్డింగులు, ప్రకటన బోర్డులు, యూనిపోల్స్ తదితర నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు. స్థిరత్వం లేని, అనుమతులు లేని లేదా ప్రమాదకర స్థితిలో ఉన్న హోర్డింగులను తక్షణమే తొలగించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.అదనపు కమిషనర్ (జనరల్) నగర ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) వర్షాకాల సన్నద్ధత చర్యలు, డ్రెయిన్ల డీ-సిల్టింగ్ పనులు, మౌలిక సదుపాయాల నిర్వహణ తదితర అంశాలపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహించి నివేదికలు అందించాలని కమిషనర్ పేర్కొన్నారు.జోనల్ కమిషనర్లు తమ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు, ముంపు సమస్యలు తలెత్తే ప్రాంతాలు, ప్రమాదకర నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. శాఖాధిపతులు అందరూ అప్రమత్తంగా ఉండి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు.వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవాడ నగరాన్ని సురక్షితంగా ఉంచేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు.

# కాలువలు, స్టార్మ్ వాటర్ డ్రైయిన్లు, బ్యాక్ లేన్ల డీ-సిల్టింగ్‌పై ప్రత్యేక దృష్టి

ప్రజల భాగస్వామ్యంతో నగరాన్ని ముంపు రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



విజయవాడ, మే 30 (నేటి శుభోదయ):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమంలో భాగంగా రెండో వారంలో చేపట్టతున్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, ప్రధాన కాలువలు, అంతర్గత డ్రెయిన్లు, బ్యాక్ లేన్ల డీ-సిల్టింగ్ కార్యక్రమాలకు శనివారం ఎన్‌టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం సమీపంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డా. డి. చంద్రశేఖర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు, ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కాలువలు, డ్రెయిన్లలో పేరుకుపోయిన మట్టి, చెత్త, సిల్ట్‌ను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నామని తెలిపారు. నగరంలోని అన్ని సర్కిళ్ల పరిధిలో ప్రత్యేక బృందాలతో డీ-సిల్టింగ్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నాలుగు వారాలపాటు ప్రత్యేక అంశాలతో నిర్వహించబడుతోందని, మొదటి వారంలో రోడ్లు, బహిరంగ ప్రదేశాల పరిశుభ్రతపై దృష్టి సారించగా, రెండో వారంలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, కాలువలు, బ్యాక్ లేన్ల శుభ్రత, డీ-సిల్టింగ్ కార్యక్రమాలను ప్రజల సహకారంతో విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు.నగరవ్యాప్తంగా డీ-సిల్టింగ్ పనుల పురోగతిని వివరిస్తూ ఇప్పటివరకు 128.91 కిలోమీటర్ల డ్రెయిన్లలో 116.56 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేసినట్లు, మిగిలిన 10.97 కిలోమీటర్ల డ్రెయిన్లలో కూడా పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రధాన కాలువల్లో 79.60 కిలోమీటర్లకు గాను 72.23 కిలోమీటర్లు, మధ్య తరహా కాలువల్లో 49.31 కిలోమీటర్లకు గాను 44.33 కిలోమీటర్ల మేర డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. వర్షపు నీరు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రవహించేలా డ్రెయిన్లను పూర్తిస్థాయిలో శుభ్రపరుస్తున్నామని, నగర ప్రజలు కూడా కాలువలు, డ్రెయిన్లలో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన విజయవాడ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లాను కే సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ కే చంద్రశేఖర్, సూపరింటెంట్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్ బయాలజిస్ట్ సత్యనారాయణ, ఇంజినీరింగ్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ గల పార్టీ టీడీపీ అని నిరూపితమైంది

హైబ్రీడ్ మహానాడును విజయవంతం. చేసిన క్లస్లర్ ఇన్‌చార్జ్‌లను అభినందించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మే 30 (నేటి శుభోదయ):- హైబ్రీడ్ విధానంలో జరిగిన మహానాడును పూర్తి స్థాయిలో విజయవంతం చేసి టీడీపీ అంటే క్రమశిక్షణ గల పార్టీ అని టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరూపించారని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడును హైబ్రీడ్ విధానంలో తూర్పు లోని 11 చోట్ల నిర్వహించి విజయవంతం చేసిన నియోజకవర్గంలోని క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. మొదటి సారిగా హైబ్రీడ్ విధానంలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేసిన నాయకులకు గద్దె ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ మొదటి సారిగా హైబ్రీడ్ విధానంలో నిర్వహించిన మహానాడును ఘనంగా నిర్వహించి క్రమశిక్షణ గల పార్టీ టీడీపీ అని నాయకులు, కార్యకర్తలు నిరూపించారని కొనియాడారు. ఈ మహానాడు నిర్వహణ దేశంలోనే ఒక ప్రత్యేకత అని, ఒక ప్రాంతీయ పార్టీ ఈ విధంగా నిర్వహించడం రికార్డుగా నమోదు అవుతుందని అభిప్రాయపడ్డారు.గతంలో మహానాడుకు వివిధ ప్రాంతాల నుంచి భౌతికంగా హాజరయ్యే సంఖ్య కంటే అధికంగా ఈ హైబ్రీడ్ మహానాడులో 20 లక్షలకు పైగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని చరిత్ర సృష్టించారని వివరించారు. మహానాడు వేదికగా వివిధ అంశాలపై నాయకులు చర్చించి పలు అంశాలపై తీర్మానాలు చేశారని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు తమ అభిప్రాయాలను ఈ మహానాడు ద్వారా పార్టీ అగ్రనాయకత్వానికి స్వయంగా తెలియజేశారని తెలిపారు. రాష్ట్రంలో జరగనున్న సర్ ప్రక్రియపై ఆందోళన అవసరం లేదని గద్దె చెప్పారు. ఓటర్ల జాబితా సవరణలో సర్ (ఎస్ఐఆర్) అనే ప్రక్రీయ చాలా కీలకమని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ఈ సర్ కార్యక్రమానికి భయపడుతున్నాయని, దేశవ్యాప్తంగా గతంలో 10 సార్లు జరిగిందని, ఓటర్లు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని వివరించారు. 20 సంవత్సరాలుగా మరణించిన వారు, వివిధ కారణాలపై మరో ప్రాంతానికి వెళ్ళిన వారి పేర్లు నేటికీ ఓటరు జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ బి.ఎల్.ఓ.లు మరియు పార్టీలకు చెందిన బి.ఎల్.ఎ.లు ప్రతి ఇంటికి వచ్చి ఓటర్ల వివరాలు సేకరిస్తారని తెలిపారు. వారికి సహకరించి, వోటును నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఓట్లు తొలగిస్తారని వైఎస్సార్‌సీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలకు గద్దె సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే సర్ ప్రక్రియన ఉద్దేశ్యమని ఉద్ఘాటించారు. సర్ కార్యక్రమంతో భయాందోళనలు చెందవద్దని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, పేరేపి ఈశ్వర్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, దోమకొండ రవి, గుమ్మడి గురుప్రసాద్, సొంగా సంజయ్ వర్మ, పొట్లూరి సాయిబాబు, షేక్ ఫిరోజ్, రత్నం రమేష్, తలపాటి ప్రసాద్, గొరిపర్తి నామేశ్వరరావు, మాదాల రాజ్యలక్ష్మి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ అంటేనే విద్యలవాడ

రావాలనేది ముఖ్యమంత్రి ఆలోచన: ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ, మే 30 (నేటి శుభోదయ):- విజయవాడ తూర్పు లోని లబ్బీపేట ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో టీవీ9, క్యాబ్ సంయుక్తంగా నిర్వహించిన ఎడ్యుకేషనల్ ఎక్స్పోను విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎంపీ చిన్నికి టీవీ9, క్యాబ్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు ఎడ్యుకేషనల్ ఎక్స్పోను ఎంపీ చిన్ని ప్రారంభించి ఎక్స్పోలో పాల్గొన్న అన్ని యూనివర్సిటీ స్టాల్స్ అన్నిటిని ప్రత్యేకంగా పరిశీలించారు అనంతరం ఎక్స్పో కార్యక్రమాన్ని ఉద్దేశించి చిన్ని మాట్లాడుతూ విజయవాడ అంటే విద్యలవాడ అని తాను కూడా ఒక మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థినేనని ఇంజనీరింగ్ రంగంలో విద్యార్థులు మెరుగ్గా రాణించడానికి విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రభుత్వం తో పాటు యూనివర్సిటీస్ అన్ని సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు కేఎల్ యూనివర్సిటీ లో ఒక మెకానికల్ విద్యార్థికి 88 లక్షల ప్యాకేజీ రావడం రాష్ట్రానికే గర్వకారణం అని చిన్ని అన్నారు. దేశానికి కావాల్సింది ఎంటర్ప్రెన్యువర్స్ మాత్రమే కాదు అందులో ఎక్కువ మంది ఆంధ్రప్రేన్యూర్స్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న సమయంలో రాష్ట్రానికి అనేక ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారని అందుకే ఐటీ, మెడికల్ రంగాలలో విప్లవాత్మక మార్పులు జరిగాయని అన్నారు.ఇప్పుడు నూతన విధానంగా వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్ అనే కొత్త విధానాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారు దీని ద్వారా ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంటర్ప్రెన్యూర్ రావాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచనని స్పష్టం చేశారు అటు యూనివర్సిటీలకు సంబంధించి మాట్లాడుతూ యూనివర్సిటీల్ని కోరేది కూడా లైఫ్ స్టైల్ ఈరోజు ఉన్న పరిస్థితుల్లో మారింది కాబట్టి దానికి అనుగుణంగానే ఉన్న కోర్సులు తీసుకువచ్చి కమ్యూనికేషన్ స్కిల్స్ కు కూడా ప్రత్యేక కోర్సును ఏర్పాటు చేయాలని చేయాలని చిన్ని అన్నారు. అటు విద్యతోపాటు క్రీడాలకు కూడా అంతే విధమైన ప్రాధాన్యత ఇవ్వాలని భారత దేశంలో స్పోర్ట్స్ వల్ల బ్రహ్మాండమైన ఎకానమీ పెరిగిందని తెలిపారు. త్వరలో ఏపీకి కూడా స్పోర్ట్స్ యూనివర్సిటీ రాబోతుందని అన్నారు.అటు ఉపాధి విషయాల్లోనూ ఏపీ నంబర్వన్ గా ఉండాలన్నదే చంద్రబాబు లోకేష్ లక్ష్యమని గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్ గా త్వరలో విశాఖ మారబోతుందని క్వాంటం కంప్యూటర్ కోర్సులతోపాటు ఏఐ మరియు రోబోటిక్స్ కోర్సులపై కూడా యూనివర్సిటీస్ ప్రత్యేకమైన దృష్టి సాధించాలని అన్నారు రతన్ టాటా పేరుతో 5 ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేశామని ఇలాంటి అవకాశాలన్నీ ఈ రాష్ట్రంలో ఉన్నాయని ప్రతి విద్యార్థి ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఈ అవకాశాలన్నీ పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు టీవీ9 ట్యాగ్ మెరుగైన సమాజం కోసం అని ఏదైతే చెప్తారో ఇలాంటి ఒక మంచి ఎక్స్పోను తీసుకురావడం నిజంగా మంచి విషయమని టీవీ9 మరియు క్యాబ్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో భావి భారత విద్యార్థుల భవిష్యత్తు యూనివర్సిటీల చేతుల్లోనే ఉందని వారిని మంచి పౌరులుగా ఈ సమాజానికి అందించాలని ఎంపీ చిన్ని ఆకాంక్షించారు


# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ నిర్ణయానికి మద్దతుగా తెలుగు మహిళ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం




విజయవాడ, మే 30 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్‌నగర్‌లోని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కార్యాలయం వద్ద సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక నిర్ణయానికి సంఘీభావంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సంక్షేమం, సాధికారతకు పెద్దపీట వేస్తూ వస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి దేశ రాజకీయ చరిత్రలో సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీపం, డ్వాక్రా వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసారని. ఇప్పుడు అదే స్ఫూర్తితో నారా లోకేష్ మహిళలకు పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయం తీసుకోవడం మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు, ఈ నిర్ణయం ద్వారా డివిజన్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళల భాగస్వామ్యం పెరిగి రాజకీయాల్లో వారి పాత్ర మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మహిళా నాయకులు మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో మహిళల అభ్యున్నతి, సంక్షేమం, రాజకీయ ప్రోత్సాహం కోసం ఎమ్మెల్యే బొండా ఉమా ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని కొనియాడారు, మహిళలకు సంబంధించిన ప్రతి సమస్యను తన సమస్యగా భావిస్తూ పరిష్కార మార్గాలు చూపడంలో ముందుంటారని తెలిపారు, పార్టీ కార్యక్రమాల్లో మహిళలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ, యువ మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న నాయకుడు ఉమా అని,తెలుగు మహిళ కార్యకర్తలకు నిరంతరం అండగా నిలుస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఉమా పాత్ర విశేషమని . సెంట్రల్ నియోజకవర్గంలో మహిళలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు తీసుకురావడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.మహానాడు వేదికగా నారా లోకేష్ ప్రకటించిన 33 శాతం రిజర్వేషన్ నిర్ణయం మహిళల రాజకీయ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో డివిజన్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళలకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి ఉదయశ్రీ, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు సెక్రెటరీ షాఖ గౌసియా, మాజీ కార్పొరేటర్ లు పైడి తులసి, పిరియ జగదాంబ, షాఖ పర్వీన్ గరిమెళ్ళ రాధిక, పలగాని భాగ్యలక్ష్మి గౌసియా సుల్తానా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా చొరవతో నెం.306 అమలు

వేలాది కుటుంబాల ఇంటి యాజమాన్య కల సాకారం దిశగా ప్రభుత్వం ముందడుగు



విజయవాడ, మే 30 (నేటి శుభోదయ):-.అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే బొండా ఉమా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్నో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వేలాది కుటుంబాల చిరకాల స్వప్నమైన ఇంటి యాజమాన్య హక్కులను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విడుదలైన నెం.306 ద్వారా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇంటి రిజిస్ట్రేషన్ల మార్గం సుగమం అయిందన్నారు.సెంట్రల్ లో అనేక ప్రాంతాల్లో ప్రజలు తరతరాలుగా నివసిస్తున్నప్పటికీ తమ ఇళ్లపై పూర్తి హక్కులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సొంత ఇంటిలో నివసిస్తున్నప్పటికీ చట్టబద్ధమైన యాజమాన్య పత్రాలు లేకపోవడంతో బ్యాంకు రుణాలు పొందడం, కుటుంబ వారసత్వ బదిలీలు చేయడం, ఆస్తులపై ఇతర హక్కులు పొందడం వంటి అంశాల్లో తీవ్ర సమస్యలు ఎదురయ్యాయని,ప్రజలు పెద్ద సంఖ్యలో తన కార్యాలయానికి వచ్చి తమ ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని వినతులు అందించారని, ఎన్నికల సమయంలో కూడా ఇదే అంశంపై ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చామని గుర్తు చేశారు, ఆ హామీ అమలే లక్ష్యంగా ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి, రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడంతో పాటు శాసనసభలో కూడా బలంగా ప్రస్తావించామని తెలిపారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకున్న చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి +ూ నెం.306ను తీసుకువచ్చారని, ఈ జీవో ద్వారా బీ-ఫామ్ పట్టా కలిగి పదేళ్లకు పైగా నివాసం ఉంటున్న అర్హులైన కుటుంబాలు తమ ఇళ్లను చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు, గత ప్రభుత్వ కాలంలో జారీ చేసిన ఞూ బాండ్లు కలిగిన వారికి కూడా ఈ అవకాశం వర్తిస్తుందని వివరించారు.ఇంటి యాజమాన్య పత్రాలు ప్రజల ఆర్థిక భద్రతకు, కుటుంబ భవిష్యత్తుకు ఎంతో కీలకమని, రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఆస్తిపై పూర్తి హక్కులు లభించడమే కాకుండా, భవిష్యత్తులో తరతరాలకు ఆస్తి బదిలీ సులభతరం అవుతుందని,సెంట్రల్ లోని ఓల్డ్ గిరిపురం, న్యూ గిరిపురం, కస్తూరిబాయ్ పేట, అంబేద్కర్ కాలనీ గిరిపురం, సుబ్బరాజు నగర్, అరుణోదయ నగర్, దేవి నగర్ ఫోర్త్ లైన్, సుందరయ్య నగర్, భగీరథ కాలనీ, సీతారాంపురం కాలనీ, బసవతారక నగర్, భాను నగర్, ఇందిరా కాలనీతదితర ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది కుటుంబాలకు ఈ జీవో ద్వారా ప్రయోజనం చేకూరనుందని, దేవినేని గాంధీపురం, పసుపుతోట, వీవీ నరసరాజు రోడ్డు, నేతాజీ నగర్, కాకాని నగర్, తుంగం రాములు స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో వాటర్ బాడీ, ఇరిగేషన్, నాన్ ఇరిగేషన్ కేటగిరీల కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఉన్న సాంకేతిక సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వాటికి ప్రత్యేక పరిష్కారం చూపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా నష్టపోకుండా అవసరమైన చోట ప్రత్యేక జీవోలు, పరిపాలనా నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని ఉమా చెప్పారు.సెంట్రల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, ఆస్తి హక్కుల పరిరక్షణ విషయంలో తాను ఎప్పుడూ రాజీ పడబోనని బొండా ఉమా స్పష్టం చేశారు, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తన లక్ష్యమని, ఇంటి రిజిస్ట్రేషన్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు కృషి చేస్తామని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవిత ధ్యేయమని, సెంట్రల్ లోని ప్రతి అర్హ కుటుంబానికి ఇంటిపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా కృషి చేస్తానని ఉమా తెలియజేసారు.

# ప్రజల విశ్వాసమే పోలీసుల బలం

-- స్టేషన్ తనిఖీలో డీఎస్పీ



పులిచెర్ల, మే 30,(నేటి శుభోదయ) :చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ వెంకటనారాయణ శనివారం కల్లూరు, రొంపిచర్ల పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రతతో పాటు రికార్డులు, పెండింగ్ కేసుల స్థితిని పరిశీలించారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి, పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.సీసీ కెమెరాల పనితీరును సమీక్షించిన డీఎస్పీ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా అవసరమని తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి పోలీస్ శాఖపై విశ్వాసం పెంచేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై వెంకటేశ్వర్లు, రొంపిచర్ల ఎస్ఐ మధుసూదన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో
# పార్టీ ముఖ్య నాయకుల సమావేశం...

**బూత్ లెవల్ ఏజెంట్ల (దీూా) బాధ్యతలపై దిశా నిర్దేశం**



విజయవాడ, మే 30 (నేటి శుభోదయ):- బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయంలో మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు , ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ( ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియను పురస్కరించుకుని , బూత్ లెవల్ ఏజెంట్ల విధి విధానాలు, బాధ్యతలపై నాయకులకు పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా వెలంపల్లి శ్రీనివాసరావు సమగ్ర అవగాహన కల్పించారు. సమావేశంలో మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ, ప్రతి ఏటా జరిగే సాధారణ 'స్పెషల్ సమ్మరీ రివిజన్' లాంటిది కాదని , ఈ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' అనేది దాదాపు 10 నుండి 20 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రక్రియ అని వివరించారు. గతంలో చివరిసారిగా 2002 సంవత్సరంలో ఈ విధానాన్ని చేపట్టారని గుర్తుచేశారు. ఈ ప్రత్యేక సవరణలో భాగంగా 2002 నాటి ఓటరు డేటాను ప్రాధాన్యతగా తీసుకుని , ప్రస్తుత 2025 ఓటరు జాబితాతో అనుసంధానం (మ్యాపింగ్) చేయడం , బంధుత్వాల నిర్ధారణ, కుటుంబ మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో మరణించిన, వలస వెళ్ళిన వారి ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించి తొలగిస్తారని , ఇది నిజమైన ఓటర్ల ధృవీకరణకు ఉద్దేశించిన ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఈ కీలకమైన 'ఎస్ఐఆర్' ప్రక్రియకు సంబంధించి జూన్ 15 నుండి సెప్టెంబర్ 22 వరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన పూర్తి షెడ్యూల్, గణాంకాలను వెలంపల్లి ఈ సందర్భంగా వెల్లడించారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు 30 రోజుల పాటు మొదటి దశగా ఇంటింటి సర్వే (ఎన్యూమరేషన్) జరుగుతుందని , జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా (డ్రాఫ్ట్ రోల్) విడుదలవుతుందని వివరించారు. ఆ తర్వాత జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు అభ్యంతరాల స్వీకరణ , సెప్టెంబర్ 18 లోగా అభ్యంతరాల పరిష్కారం ముగిసి , చివరగా సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదలవుతుందని షెడ్యూల్‌ను క్షుణ్ణంగా వివరించారు. ఈ ప్రక్రియలో బీఎల్ఏల (దీూా) పాత్ర అత్యంత కీలకమని, ఎన్యూమరేషన్ సమయంలో బీఎల్ఓల ద్వారా పంపిణీ చేయబడే ఫారాలను ప్రతి ఓటరు భర్తీ చేసి, ఫోటో జతచేసి ఇవ్వాల్సి ఉంటుందని వెలంపల్లి పేర్కొన్నారు. ఒకవేళ ఓటరుకు 2002 జాబితాతో లింక్ లేదా సంబంధం లేకపోతే , తల్లిదండ్రుల ఓటర్ కార్డు నంబర్ కానీ లేదా ఎన్నికల సంఘం సూచించిన ఆధార్, పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం వంటి 13 రకాల గుర్తింపు పత్రాలలో ఏవైనా రెండు పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఒకవేళ మ్యాపింగ్ లేదా లింకింగ్ నిరూపించలేకపోతే "డిక్లరేషన్ ఫారమ్" తో పాటు ఫారం-6 జతచేసి ఇవ్వాలన్నారు. ఓటరు అందుబాటులో లేకపోయినా కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు సేకరించవచ్చని తెలిపారు. నిర్ణీత సమయంలోగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించకపోతే లేదా బీఎల్ఓ, బీఎల్ఏలకు ట్రేస్ కాని పక్షంలో ఆయా ఓట్లు తప్పనిసరిగా తొలగించబడతాయని హెచ్చరించారు. ఈ ఎస్ఐఆర్ (ా×=) ప్రక్రియలో ఓట్లు తొలగించడానికి అవకాశం ఉన్న 6 ప్రధాన మార్గాలను ఆయన వివరించారు. డూప్లికేట్ ఓటర్ల విషయంలో బీఎల్ఓలు ఓటరు ఇష్టపూర్వకంగా ఒకే చోట ఓటు ఉంచుకునేలా ఫారం-7 పై సంతకం తీసుకుని రెండో ఓటును తొలగిస్తారని తెలిపారు. మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు ప్రతిరోజూ బీఎల్ఏలతో సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, బూత్ కమిటీ నాయకులు, వైసిపి ముఖ్య నాయకులు, లీగల్ టీమ్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రముఖ అధ్యాపకులు
# 'సాతులూరి చక్రవర్తి' మాస్టారు అస్తమయం..!!

**- శోకసంద్రంలో మునిగిపోయిన కోరుకొండ అగ్రహారం, శిష్య బృందం..!**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);మండల కేంద్రమైన కోరుకొండ వాస్తవ్యులు, ప్రముఖ అధ్యాపకులు సాతులూరి చక్రవర్తి (56) మాస్టారు శనివారం ఉదయం 11 గం.లకు మృతి చెందారు. కోరుకొండ అగ్రహారంలో నివాసం ఉంటున్న ఆయన గత కొంతకాలంగా ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దారు. మరో ప్రక్క ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విశేష సేవలందిస్తున్నారు. ఆయన తండ్రిగారు స్వర్గీయ వెంకటరమణ మాస్టారు కూడా ఈ ప్రాంతంలో అత్యుత్తమ అధ్యాపకునిగా కీర్తి ప్రతిష్టలు ఆర్జించారు. ఆయన వారసునిగా చక్రవర్తి మాస్టారు కూడా ఈ ప్రాంతంలో విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తూ విశేష ప్రతిష్టలను గడించారు. కాగా గత కొంతకాలం నుంచి అనారోగ్యం కారణంగా చక్రవర్తి మాస్టారు చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణం తోటి ఉపాధ్యాయులనే కాకుండా గ్రామంలోని ఆయన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, శిష్యులను కలచివేసింది. ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పలువురు ప్రజా ప్రతినిధులు, వైష్ణవ ప్రముఖులు, గ్రామస్తులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు' ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం మండలం తంటికొండ గ్రామంలోని ఉపాధి కూలీలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది శనివారం ఉచితంగా మజ్జిగను పంపిణీ చేసారు. ప్రస్తుత ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చడానికి కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అదుబాటులో లేక పోవడంతో ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మజ్జిగను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు అమెరికాలో ఉన్నపటికీ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఏ నాయకుడు కూడా చేయని విధంగా మూడు నియోజకవర్గాల్లో సొంత నిధులతో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నెల్లి శ్రీను, శేషగిరి, సూర్య ప్రకాష్, వీరబాబు, సాయి, అభి తదితరులు పాల్గొన్నారు..



# గండేపల్లి శివారులో థార్ వాహనం ప్రమాదం

**-ప్రాణాపాయం తప్పింది**

కాకినాడ జిల్లా, జగ్గంపేట మే 30 నేటి శుభోదయ: 29-05-2026 తేదీ ఉదయం 7:00 నుంచి 7:30 గంటల మధ్య తుని నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న థార్ వాహనం డ్రైవర్ పని ఒత్తిడి కారణంగా నిద్రమత్తుకు గురై వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో గండేపల్లి శివారులోని పంట పొలాల్లోకి వాహనం దూసుకెళ్లి అక్కడ ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి తిరగబడింది.ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న వారికి ఎటువంటి గాయాలు కాలేదని సమాచారం. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పింది.ఈ ఘటనకు సంబంధించి గండేపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎటువంటి ఫిర్యాదు అందలేదని, ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని గండేపల్లి ఎస్ఐ తెలిపారు.పోలీసుల సూచనదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు తగినంత విశ్రాంతి తీసుకుని వాహనాలు నడపాలని, నిద్రమత్తు అనిపిస్తే వెంటనే సురక్షిత ప్రదేశంలో ఆగి విశ్రాంతి తీసుకోవాలని పోలీసులు సూచించారు.

# జీవీఎంసీలో 14 మంది ఉద్యోగుల ఉద్యోగ విరమణ



( నేటి శుభోదయ 30 ) విశాఖపట్నం జిల్లా మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి ఉద్యోగి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి . వి.రమణమూర్తి పేర్కొన్నారు. గురువారశీ ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను జీవీఎంసీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. పద్మజ లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న 14 మందిలో జీవీఎంసీ అసిస్టెంట్ ప్లానర్ కె.వెంకటరావుతో పాటు ఫార్మాసిస్ట్ కె. సత్యవేణి, మజ్దూర్, ముగ్గురు పీహెచ్ వర్కర్లు, డ్రైవర్, ఆరుగురు ఎం టి ఎస్ ఉద్యోగులు, ఫిట్టర్ హెల్పర్ మొత్తం 14 మంది ఉద్యోగుల శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ సుదీర్ఘకాలం జీవీఎంసీ కి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకంతో ఆనందంగా జీవిస్తూ శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని తెలిపారు.అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ 97 లక్షల 80 వేల రూపాయలను వారికి అందించి పూలమాలలతో సత్కరించి, నూతన వస్త్రాలను, జ్ఞాపికలను అందించి అభినందనలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జెమ్స్ అసోసియేషన్ ప్రతినిధి సన్నీ, పర్యవేక్షకులు పైడిరాజు, గణేష్ , ఇతర జెమ్స్ యూనియన్ నాయకులు, జివిఎంసి ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ )సర్వే సమగ్రంగా జరగాలి



( నేటి శుభోదయ ) విశాఖపట్నం జిల్లా విశాఖ మహా నగర దక్షిణ నియోజకవర్గం దక్షిణ బూత్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమంతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జరిగింది. దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షుడు పీతల వాసు అధ్యక్షతన శనివారం జగదాంబ జంక్షన్ రమేష్ కన్వెన్షన్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, రాష్ట్ర పార్టీ సెక్రెటరీ కోఆర్డినేషన్ హర్ష రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోమటి శ్రీను,జిల్లా అధ్యక్షులు కేకే రాజు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, హాజరయ్యారు. వైసీపీ బూత్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం, ఎస్ఐఆర్ ఓటర్ల ప్రత్యేకసమగ్ర సవరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొన్ని ముఖ్యమైన అంశాలను బి ఎల్ ఏ ల కు, వైసీపీ శ్రేణులకు వివరించారు. ఈ సందర్భంగా నియోజవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ నగర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణలో జరుగుతున్న అవకతవకలపై ప్రతి బూత్ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( ఎస్ ఐ ఆర్ )సర్వే పేరుతో కొన్ని రాష్ట్రాల్లో భారీ ఎత్తున ఓట్లు తొలగింపు చేశారని.. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఎస్ ఐ ఆర్ సర్వే ప్రారంభమవుతుందని . కావున ఈ యొక్క సర్వే పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బి ఎల్ ఏ లు లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉందన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ప్రతీ బూత్ కమిటీ సభ్యుడు పూర్తి అవగాహన చేసుకుంటూ రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన బి ఎల్ ఎ ఫారాలను సిద్ధం చేశామన్నారు. ఓటరు జాబితాలో అవకతవకలపై బిఎల్ఎ లతో పాటుగా పార్టీ శ్రేణులు కూడా అప్రమత్తంగా ఉండాలనీ వాసుపల్లి పిలుపునిచ్చారు. పార్టీ విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్నారు. ప్రతి ఓటరుతో మమేకమై పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల్లో గెలుపు బూత్ స్థాయి నిర్వహణపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. 10 నుండి 20 ఏళ్లలోపు ఒకసారి వచ్చే ఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బాధ్యతాయుతంగా సర్వే చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్,తోట పద్మావతి,బిపిన్ జైన్,వార్డ్ ప్రెసిడెంట్ ,పీతల వాసు, దశమంతులు మాణిక్యాలరావు ,దొడ్డి బాపూఆనంద్,పిన్నింట్ల రాజారెడ్డి, ముత్తాబత్తుల రమేష్, మహమ్మద్ షకిల్, గురజారపు రవి, ముజీబ్ ఖాన్,భీశెట్టి ప్రసాద్, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ లింగం శ్రీను,మాజీ కార్పొరేటర్ పత్తిరపల్లి రాము,జిల్లా జనరల్ సెక్రెటరీ గనగల రామరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు,జిల్లా సెక్రెటరీ అభిరెడ్డి ఆది విష్ణు రెడ్డి , పద్మనాభం అమ్మాజీ, స్టేట్ బీసీ నాయకులు లండ రమణ, మైఖేల్ రాజు,స్టేట్ నాయకులు పరవాడ ఈశ్వర్, దస్మంతుల చిన్ని, వేలంగిని రావు, భానుమూర్తి, షబీర బేగం, సలాది భాను, అనురాధ,బోరా విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, సాగర్, ఈతలపాక విజయ్ భాస్కర్,జిల్లా ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,వడ్డాది దిలీప్,ప్రసాద్,236 బూత్ ప్రెసిడెంట్స్,జిల్లా అనుబంధ సంఘాల, సౌత్ అనుబంధ సంఘాల,వార్డ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 20 ఏళ్ల సేవలకు గుర్తింపుగా ఆర్. రమణకు సన్మానం



( నేటి శుభోదయ : 30 విశాఖపట్నం ) హిందుస్థాన్ షిప్‌యార్డ్ సొసైటీలో 20 ఏళ్లకు పైగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన కార్మికుడు ఆర్. రమణకు సొసైటీ ప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అధ్యక్షుడు గోవింద్, హరి పూలమాలలతో రమణను అభినందించగా, కార్యదర్శి భాస్కర్ పాడి, ఉపాధ్యక్షులు నాగరాజు, సింహాచలం సాలువాతో సత్కరించారు.అనంతరం కన్వీనర్ యువి రావు సభ అధ్యక్షతన ఆఫీస్ బేరర్లు వీర్రాజు, స్మిత్, అప్పలరాజు తదితరులు జ్ఞాపికగా షీల్డ్‌ను అందజేశారు. సొసైటీ కార్మికులు స్వచ్ఛందంగా సేకరించిన రూ.20 వేల చెక్కును షిప్‌యార్డ్ డిపార్ట్‌మెంట్ అధికారి సమక్షంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు రమణకు అందించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, సహచర కార్మికులు మాట్లాడుతూ రమణ సంస్థకు అందించిన సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ ఆఫీస్ బేరర్లు, సొసైటీ సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "డ్రైవర్ల దుస్థితి చూసి చలించిపోయిన ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం మే 30 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ):: తాడేపల్లిగూడెం సిడబ్ల్యుసి గోదాముల వద్ద మొక్కజొన్న లోడులతో వచ్చి స్థానికంగా దిగుమతి కాక రోజుల తరబడి నిరీక్షిస్తున్న లారీ డ్రైవర్ల దుస్థితి చూసి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చలించిపోయారు. వారి దీనస్థితిని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు లారీ డ్రైవర్లు విన్నవించుకునేందుకు రాగా ఆయన పరిస్థితిపై సమీక్షించారు. తెలంగాణ నుంచి మొక్కజొన్న లోడుతో వచ్చిన లారీల నుంచి లోడు దిగుమతి చేయకుండా సిడబ్ల్యుసి గోదాముల నిర్వాహకులు వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మార్కెట్ అధికారులతో మాట్లాడి వెంటనే మొక్కజొన్న లోడ్ దిగుమతి చేయాలని లేదంటే తానే స్వయంగా లోడు దిగుమతి చేసుకొని వారిని పంపించే ఏర్పాటు చేస్తానని డ్రైవర్లను ఇబ్బంది పెట్టొద్దు అంటూ సూచించారు. డ్రైవర్లకు ఏ సమస్య వచ్చినా నాకు తెలపాలని వెంటనే భోజనం లేక ఇబ్బంది పడుతున్న డ్రైవర్లకు భోజన ఏర్పాట్లను చేశారు. తమ పరిస్థితి చెప్పగానే లోడు దిగుమతి చేసేందుకు అధికారులతో మాట్లాడి తమకు భోజన ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మంచితనానికి లారీ డ్రైవర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సమస్యపై ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి చెల్లించడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందని పేర్కొన్నారు.

# " శ్రీశ్రీ పెంట్లమ్మ అమ్మవారి ఆలయం అన్న సమారాధనకు విరాళం అందజేసిన మారం గిరీష్ గుప్తా"



పెంటపాడు మే 30 అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ పెంట్లమ్మ అమ్మవారి ఆలయంలో మే నెల జేష్ఠ పౌర్ణమి పురస్కరించుకుని అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అన్న సమారాధన కార్యక్రమానికి తాడేపల్లిగూడెం వాస్తవ్యులు వీఎ= కన్స్ట్రక్షన్స్‌ఃడ రియల్ ఎస్టేట్స్ అధినేత మారం వెంకటేశ్వరరావు కుమారుడు గిరీష్ కుమార్ గుప్తా శ్రీమతి సింధూర దంపతులు 51,116/- రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తాడేపల్లిగూడెం టౌన్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యెగ్గిన నాగబాబు విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గంధం సతీష్, చైర్మన్ పంతం శేఖర్, మల్లెల ప్రసాద్, నరాలశెట్టి సంతోష్, వీరాబత్తుల పీసియ్య,చోడగిరి ఉమర్, కాకి చిన్ని, జొన్నాడ హనుమాన్, ఆదిరెడ్డి సన్నిబాబు, అల్లాడి వెంకట్రావు, మంచాల సత్తిబాబు, ఆకుల శ్రీను మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళిక సరైన వ్యూహంతోనే విశాఖకు ఉజ్వల భవిష్యత్తు
# జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా ) సమావేశంలో ఎంపీ శ్రీభరత్..!

**పలు ప్రజా సమస్యలపై సూచనలు చేసిన ఎమ్మెల్యేలు గణబాబు, పల్లా, విష్ణకుమార్ రాజు, వంశీ. అజెండా అంశాలను వివరించటంతో పాటు, అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**

( నేటి శుభోదయ : 30 విశాఖపట్నం జిల్లా ) విశాఖపట్టణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అధికార యంత్రాంగం సమష్టి కృషి, సమన్వయంతో, సరైన వ్యూహంతోనే విశాఖకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎంపీ ఎం. శ్రీభరత్ అన్నారు. నగరాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన తాగునీటి వ్యవస్థ, సమర్థవంతమైన మురుగునీటి నిర్వహణ, పర్యావరణ పరిరక్షణతో కూడిన ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాల్సి ఉందని ఉద్ఘాటించారు. తాగునీటి, మౌలిక వసతుల ప్రాజెక్టుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, తీరప్రాంత కాలుష్య నివారణ చర్యలు, అండర్‌గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ, తాగునీటి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా ) సమావేశంలో ఆయన పలు అంశాలపై సమీక్షించి.. అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగా ముందుగా ఆయన జీవీఎంసీకి అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.50 వేల కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద విశాఖపట్నానికి రూ.1,500 కోట్ల విలువైన మూడు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మంజూరవ్వటం సంతోషకరమని, ఈ అంశంలో జీవీఎంసీ పోషించిన పాత్ర అభినందనీయమని అన్నారు. ఈ క్రమంలో మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల అమల్లో అధికార యంత్రాంగం పారదర్శకంగా వ్యవహరించాలని, ఫలాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జలధార-జలహారతి పనులు ద్వారా తాగునీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉల్లాస్ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో అక్షరాస్యత పెంచాలని, పీఎంఈజీపీ ద్వారా మరిన్ని యూనిట్లు నెలకొల్పాలని, నైపుణ్య శిక్షణలు అందించాలని, మెరుగైన ఉపాధి కల్పించాలన్నారు. నూతన లేబర్ కోడ్ లపై వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే యాజమాన్యాలతో ప్రత్యేక అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా శిబిరాల్లో తనతో పాటు, జిల్లా కలెక్టర్ కూడా భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. గృహ సంబంధిత పథకాల అమల్లో పారదర్శకత పాటించాలని, అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరయ్యేలా చూడాలన్నారు. గ్రామీణ మండలాల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగ బలోపేతానికి కృషి చేయాలని, రైతులు పండించే పండలకు మంచి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల అమలు విషయంలో అన్ని




వర్గాల వారినీ దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యాశాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయాలని, కేజీబీవీలంటే విజయానికి చిరునామా అని.. అదే నమ్మకాన్ని నిలబెడుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఆ దిశగా అధికారులు పని చేయాలని చెప్పారు. జీవీఎంసీ పరిధిలో అమృత్ 2.0లో చేపట్టే ప్రాజెక్టులను సత్వరమే ప్రారంభించాలని, సాంకేతిక అంశాలను పూర్తి చేసి ముందుకు సాగాలని పేర్కొన్నారు. విశాలమైన మైదానాలు, భవనాలు ఉన్న ఎయిడెడ్, ఇతర ప్రభుత్వ పాఠశాలను గుర్తించాలని, వాటిని సద్వినియోగం చేసుకునే దిశగా నివేదికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

### చికెన్ మటన్ నాణ్యతను తనిఖీ చేసి గ్రేడింగ్ ఇవ్వాలి

నగర పరిధిలో క్రయ విక్రయాలు జరిగే చికెన్.. మటన్ నాణ్యతపై అధికారుల దృష్టి సారించాలని ఎంపీ చెప్పారు. ప్రత్యేక బృందాలను నియమించి తనిఖీలు చేయించాలని, అక్కడ పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాల ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వాలని సూచించారు. తగిన మోతాదులో శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించాలని చెప్పారు. ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం లేకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

### ప్రధాన అంశాలపై దృష్టి సారించి ఆశాజనక ఫలితాలు సాధించాలి : జిల్లా కలెక్టర్‌లి

కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ సూచించారు. ప్రధాన అంశాలపై దృష్టి సారించి, ఆశాజనక రీతిలో ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా కృషి చేయాలని చెప్పారు. సమావేశంలో భాగంగా ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్ణీత సమయంలో తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

### అచ్చెన్నాయుడు లోవ ప్రత్యేక వసతులు కల్పించాలి : విప్ గణబాబు

అచ్చెన్నాయుడు లోవ వద్ద టిడ్కో ఇళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, త్వరలోనే ఇక్కడొక కొత్త నివాస సముదాయం అందుబాటులోకి వస్తుందని, కావున అధికారులు స్పందించి ముందుగానే కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. ప్రజల అవసరార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ ఏర్పాటు చేయాలని విన్నవించారు. యూజీడీ, 24 గంటల పాలు స్వచ్ఛమైన తాగునీరు అందించే విషయంలో జీవీఎంసీ ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉందని పేర్కొన్నారు. భూగర్భ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులు జరిగే క్రమంలో గుంతలను వేగండా పూడ్చటం లేదని, దానివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. పనులు అయిన వెంటనే గుంతలను పూడ్చాలని సూచించారు.

### టిడ్కో,రాజీవ్ గృహ కల్పలో ఖాళీ ఇళ్లను అర్హులకు పునః కేటాయించాలి :ఎమ్మెల్యే పల్లా

టిడ్కో, రాజీవ్ గృహకల్ప పథకాల కింద కేటాయించిన అనేక ఇళ్లలో లబ్ధిదారులు ఇప్పటికీ నివాసం ఉండడం లేదని.. 17 నుంచి 18 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా వినియోగంలో లేని ఇళ్ల కేటాయింపులను సమీక్షించి, అవసరమైతే రద్దు చేసి అర్హులైన పేద కుటుంబాలకు పునఃకేటాయించాలని అధికారులను కోరారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాజా స్థితిపై పరిశీలించి నివేదిక అందించాలని, సాంకేతిక అంశాలను పరిశీలించాలని అక్కడే ఉన్న హౌసింగ్, యూసీడీ అధికారులను ఆదేశించారు.

### డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు అప్పగించాలి : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

టిడ్కో ఇళ్ల కోసం డీడీల రూపంలో నగదు చెల్లించి, బ్యాంకు రుణాల ఈఎంఐలు కూడా చెల్లిస్తున్న లబ్ధిదారులకు ఇప్పటికీ ఇళ్లు అందకపోవడం బాధాకరమని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె భారం, రుణాల వాయిదాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. డీడీలు చెల్లించిన అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ఇళ్లను కేటాయించి, పెండింగ్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను కోరారు. టిడ్కో ఇళ్ల పంపిణీపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, లబ్ధిదారులకు న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.



## పుట్టపర్తిలో ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



పుట్టపర్తి, :- సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పుట్టపర్తి మునిసిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు, జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ 1970 మే 30న సీఐటీయూ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి "ఐక్యత – పోరాటం" నినాదంతో దేశవ్యాప్తంగా కార్మికులను సంఘటితం చేస్తూ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను హరిస్తూ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. వాటికి వ్యతిరేకంగా సీఐటీయూ ఇతర కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాలు చేపట్టిందన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ హక్కుల పరిరక్షణ కోసం సమష్టిగా పోరాటాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.మతోన్మాద విధానాలు ప్రజల మధ్య విభేదాలను పెంచుతాయని, కార్మికులు, ప్రజల ఐక్యతను బలోపేతం చేయడం కోసం సీఐటీయూ నిరంతరం కృషి చేస్తోందన్నారు. కష్టజీవుల శ్రమకు తగిన గౌరవం, విలువ లభించే సమసమాజ స్థాపన లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, రామయ్య, గణేష్, నరసింహులు, రమణతో పాటు కార్మికులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



ఒడిసి, : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఒడిసి సివిల్ సప్లై గోడౌన్ వద్ద సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘం చేస్తున్న పోరాటాలను వివరించారు.సీఐటీయూ జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు రమణ మాట్లాడుతూ 1970 మే 30న సీఐటీయూ స్థాపించబడిందని, 'ఐక్యత -- పోరాటం' నినాదంతో దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేస్తూ ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తోందన్నారు. కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సీఐటీయూ ఇతర కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాలు చేపట్టిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఖండిస్తూ కార్మికులు, ప్రజల ఐక్యతను బలోపేతం చేసేందుకు సీఐటీయూ కృషి చేస్తోందని తెలిపారు. కష్టజీవుల శ్రమకు గౌరవం, తగిన విలువ లభించే సమసమాజ స్థాపన లక్ష్యంగా సంఘం పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుళ్లాయప్ప, కిష్టప్ప, నారాయణస్వామి, నాగరాజు, రవి, నాగముని తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభలో మహిళలకు 33% రిజర్వేషన్

**మహిళలతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీ**

**సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**




పుట్టపర్తి :- చట్టసభలలో వచ్చే ఎన్నికల నాటికి మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ప్రకటించడం హర్షణీయమని ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి సత్యమ్మ కూడలి వరకు ప్లకార్డులు చేత పట్టుకొని మహిళలు థాంక్యూ సీఎం సార్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.పొదుపు సంఘాలను తీసుకొచ్చి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. స్త్రీ శక్తి పథకం ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తూ మహిళలకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. మహిళలకు చట్టసభల్లో రాణించాలన్న ముఖ్యమంత్రి నిర్ణయానికి అనుగుణంగా మహిళలు అన్ని రంగాలలోనూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మహిళా సంఘాల నాయకులు రామసుబ్బమ్మ, పద్మావతి, తులసమ్మ, లావణ్య, సుభాషిని, మాధవి, రాధ, శ్రీదేవి, జ్ఞాన దీపిక, షమీం, రంగమ్మ, స్నేహలత, ఉమామహేశ్వరి భారీ సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువత క్రీడల వైపు అడుగులు వేయాలి..

**నేరాలకు దూరంగా ఉండాలి: ఎస్పీ సతీష్ కుమార్**



కదిరి, : యువత క్రీడల వైపు మళ్లి డ్రగ్స్, నేరాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సూచించారు. ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన అవసరమని, నేరాల నివారణే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. కదిరి సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ, ఎమ్మెల్యే జట్ల మధ్య జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఆకట్టుకుంది. వారం రోజులుగా సాగిన టోర్నమెంట్‌లో కదిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి 16 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేత జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.15 వేల నగదు బహుమతి అందజేశారు.డ్రగ్స్ దుర్వినియోగం, సైబర్ నేరాలు, మహిళలు, బాలల భద్రత, సోషల్ మీడియా బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలపై యువతలో అవగాహన పెంచడమే టోర్నమెంట్ ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. చట్టాలపై అవగాహన లేక కొందరు యువకులు అనుకోకుండా నేరాల్లో చిక్కుకుంటున్నారని, అది భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో జీవించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ శివనారాయణస్వామి, సీఐలు, ఎస్సైలు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

**:-ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి :-నాలుగో తరగతి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్‌డబ్ల్యూఎస్ నాలుగో తరగతి ఉద్యోగుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఏజెన్సీల ద్వారా ఉద్యోగులకు అందుతున్న వేతనాల్లో కోతలు లేకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు .ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ అవసరమని, దీనిపై కూడా ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామన్నారు.ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలు, డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.



### అన్న క్యాంటీన్‌లో ఆహార నాణ్యత తనిఖీ

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఐదు రూపాయలకే పేదలకు భోజనం అందించే ప్రభుత్వ కార్యక్రమం అభినందనీయమని పేర్కొంటూ, నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సాయ చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కొత్తచెరువుకు చెందిన విజయభాస్కర్ చౌదరికి రూ.6 లక్షలు, ఒడిసికి చెందిన పిట్ట ప్రభాకర్ రెడ్డికి రూ.1.60 లక్షల చెక్కులు అందించారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.



## మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం సహించను

**: అధికారులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చరిక**

**అధికారుల నిర్లక్ష్య తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం**



రాయదుర్గం:మంచినీరు అన్నది ప్రజల కనీస అవసరం.ఉన్న నీటిని కూడా సక్రమంగా ఇవ్వలేకపోతే..! అంతకంటే అసమర్థత ఇంకేముంటుంది.. రాయదుర్గం ప్రజలు మంచివారు కాబట్టి బతికి పోతున్నాం. లేదంటే పరిస్థితులు తీవ్రంగా ఉండేవని" మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం ఆయన ఇరుశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పనితీరు, సమన్వయ లోపంపై అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు. రాయదుర్గం పట్టణ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించడంలో ఇరు శాఖల వైఫల్యాన్ని తీవ్రస్థాయిలో ఆక్షేపించారు. మున్సిపాలిటీ మరియు విద్యుత్ శాఖల మధ్య సమన్వయం పూర్తిగా లోపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించడంపై దృష్టి పెట్టకుండా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు రోజుమార్చి రోజు లేదా కనీసం మూడు రోజులకు ఒకసారి తాగునీరు తప్పక ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే... ఏడు, ఎనిమిది రోజులకోసారి కూడా నీరు ఇవ్వలేకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు అధికారులను హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ప్రజల సమస్య కాబట్టి నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదే సమస్య మీ ఇంటిదయితే..! మీ ఇంట్లో ఆడవారు తాగునీరు రావటం లేదని మిమ్మల్ని నిలదీస్తే..! ఇలాగే ఉంటారా.. అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కేవలం విధి నిర్వహణ ముగిస్తే తమ జీతం తమకు వస్తుందన్న ధోరణితో పని చేయడం సరికాదన్నారు. ప్రజల్లో తనకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి మీరంతా ఇక్కడ పని చేస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. బాధ్యతారాహిత్య ధోరణిని వెంటనే మార్చుకోవాలని, ప్రజల సమస్యను తమ సమస్యగా భావించి పనిచేయాలని, సూచించారు. ఇకపై ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోమవారం నుంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలను స్వయంగా సందర్శిస్తానని, అక్కడ సంబంధిత అధికారులను పిలిచి ప్రజల ముందు సమస్యపై వివరణ కోరుతానని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు మిమ్మల్ని ప్రశ్నించినా, నిలదీసిన వారు తీసుకునే నిర్ణయానికి మీరంతా కట్టుబడాల్సిందన్నారు. ఇదే విధంగా సమన్వయ లోపం, నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల ముందు నిలబెట్టడం లేదా క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేయడం తప్ప మరో మార్గం ఉండదని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.

## వైయస్సార్సీపీ నాయకులపై టీడీపీ నాయకులు ధ్వజం



ధర్మవరం :వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసి, అప్పట్లో అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లని మోసం చేసింది నిజం కాదా అని టిడిపి నాయకులు వైసీపీ నాయకుల పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేసకాల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రధాన ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇచ్చి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు. అయితే గొడ్డలి పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అవ్వక తవ్వకలు జరిగాయి అంటూ తెలపడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గత ఏడాది 16,347 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో ఉత్తీర్ణత సాధించిన 15,949 మంది యువతకు ఉపాధ్యాయులుగా భర్తీ చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కూడా ఏడు పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ వైయస్సార్సీపి పార్టీ వాళ్లకు ఇష్టం లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిబిఎన్ రామకృష్ణ, బీరే శ్రీనివాసులు, శామ్యూల్ ,ఆజాద్ పాల్గొన్నారు.

## ఎఫ్ పి షాప్ డీలర్లు
## ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పక పాటించాలి

**తాసిల్దార్ సురేష్ బాబు, సి ఎస్ డి టి రమణబాబు**



ధర్మవరం :ఎఫ్ పి షాపు డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి అమలు చేయాలని తాసిల్దార్ సురేష్ బాబు, సిఎస్డిటి రమణబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎఫ్ పి షాపు డీలర్లతో ఆర్డిఓ కార్యాలయ సమావేశము భవనములో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 1 మరియు 2 తేదీలలో బియ్యం పంపిణీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అన్ని నాన్ ఈ కేవైసీ కేసులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలి అని,సరుకుల పంపిణీ సమయంలో ప్రతి లబ్ధిదారుడికి బయోమెట్రిక్ ధృవీకరణ సక్రమంగా పూర్తి చేయాలి అని,ప్రతి నెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు సరుకుల పంపిణీ తప్పనిసరిగా పూర్తి చేయాలి అని తెలిపారు. అదేవిధంగాఅంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన నిత్యావసర సరుకులను ప్రతి నెల 3వ తేదీ లోపు సరఫరా చేయాలి అని తెలిపారు. ఎఫ్ పి షాప్ స్టాక్ బోర్డును క్రమం తప్పకుండా నవీకరిస్తూ సరైన నిల్వ వివరాలను ప్రదర్శించాలి అని తెలిపారు.. లబ్ధిదారులు సరుకులు స్వీకరించిన అనంతరం క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి డీలర్లు ప్రోత్సహించాలి అని తెలిపారు. ఐ వి ఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్ కాల్స్ గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించి, అందిన సేవల ఆధారంగా సానుకూల స్పందన ఇవ్వాలన్నారు.సకాలంలో సరుకుల పంపిణీ, మర్యాదపూర్వక ప్రవర్తన, పారదర్శకత మరియు ఫిర్యాదుల తక్షణ పరిష్కారం ద్వారా ఐ వి ఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో 100 శాతము సానుకూల అభిప్రాయం సాధించేలా కృషి చేయాలి అని,నాణ్యమైన సేవలు అందిస్తూ, లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి అని తెలిపారు. పై సూచనలను పాటించడంలో ఏవైనా ఆలస్యం, నిర్లక్ష్యం లేదా ఉల్లంఘనలు జరిగినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.**



ధర్మవరం : ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుపడితే సహించేది లేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరరావు రాజకీయ విశ్లేషకులు అని ఆయన వాక్యాలతో ఆంధ్ర తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రా లేదా తెలంగాణ నాయకుడు మాత్రమే కాదని ఆయన దేశాన్ని కూడా నాయకుడు అని, వేలాదిమంది అభిమానులు ఉన్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మరి కొంతమంది విశ్లేషకులు వైసిపి పార్టీ కోవత్తుగా మారి అనవసర వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరమని తెలిపారు. ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి ఏ ప్రాంతం అనేది లేదని ఎక్కడైనా పని చేయవచ్చునని వారు హితవు పలికారు. ఏదైనా తప్పులు చేస్తే ఆ ప్రభుత్వాలపై మాట్లాడాలని ఆ తప్పులను సరి చేసుకుంటున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ట్రాప్ లో పడి తెలుగు రాష్ట్రాల మధ్య రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వైసిపి పార్టీ దౌర్జన్యాలను ఎండ కట్టడానికి మా అధినేతతో పాటు టిడిపి బిజెపి బిజెపి పార్టీలను కలుపుకొని వైసీపీని సాగనంపడం జరిగిందని తెలిపారు. మున్ముందు కూడా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వారు స్పష్టం చేశారు.

## ప్రమాదకరంగా బి సి కాలనీ ట్రాన్స్‌ఫార్మర్

**-రక్షణ చర్యలు చేపట్టని అధికారులు-భయాందోళనలు ప్రజలు**



తలకొండపల్లి నేటిశుభోదయ:: రక్షణ లేని ట్రాన్సఫార్మర్లతో ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా , ఇళ్ల సమీపంలో, రహదారుల వెంట ఏర్పాటు చేసిన ట్రాన్సఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని బి సి కాలనీ 1వ వార్డులో నివాసాల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫుర్మర్ ప్రమాదకరంగా మారింది.పట్టించుకోవాల్సి న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటంతో ఆయా దారిలో వెళ్లే ప్రజలు, చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. కాలనీలో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా విద్యుత లైనల విస్తర ణ కూడా జరగుతోంది.అయితే తదనుగుణంగా విద్యుత సరఫరాలో ఎ లాంటి అవాంతరాలు తలత్తెకుండా అదనపు ట్రాన్సఫార్మర్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇం త వరకు బాగానే ఉన్నా ట్రాన్సఫార్మర్ల ఏర్పాటు చేసే సమయంలో తీసుకోవాల్సిన కనీస నిబంధనలను కాంట్రాక్టర్లు మరిచిపోతున్నారు.పనుల ను పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవరిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ట్రాన్స్ఫుర్మర్ పై పత్రికలలో ఎన్ని కథనాలు వచ్చినా స్పందించని అధికార యంత్రాగం,రానున్నది వర్షాకాలం కాబట్టి ఇప్పటికైనా జాగ్రత్తలు తీసుకోవాలని వాసులు ఆందోళన చెందుతున్నారు.

## బదిలీ పై వెళుతున్న సిరికొండ మండలం షేక్ అర్షద్



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సాధారణ బదిలీలలో భాగంగా నేను ఈ మండలం నుండి బదిలీ అవుతున్న సందర్భంగా, నా విధుల నిర్వహణలో నాపై విశ్వాసం ఉంచి నిరంతరం సహకరించిన గౌరవనీయ ప్రజాప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి మరియు మండల ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ మండలంలో పనిచేసిన కాలం నా జీవితంలో ఒక మధురమైన అనుభవంగా నిలిచిపోతుంది. మీ అందరి సహకారం, స్నేహపూర్వక ఆదరణ మరియు మార్గదర్శకత వల్లనే నా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించగలిగాను.ఈ ప్రాంతంతో నాకు ఏర్పడిన అనుబంధం చిరస్మరణీయమైనది. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్తులో ఈ మండలం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మీ అందరి ప్రేమాభిమానాలకు మరోసారి హృదయపూర్వక ధన్యవాదములు

## టిటిడి ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్ట్ మంజూరు చేసిన చెక్కులను అందించిన ఎమ్మెల్యే 'బత్తుల'..



నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);కోరుకొండ, :రాజనగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో పలు గ్రామాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్టు పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సు మేరకు నిధులు మంజూరైయ్యాయి. ఆ చెక్కులను ఎమ్మెల్యే బలరామకృష్ణ చేతుల మీదుగా శనివారం వారి కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులుకు అందజేశారు.

వాటి వివరాలు - మధురపూడి గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రూ. 4,84,736 లు, పాత మునగాల గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయానికి రూ.3,17,037 లు, కొత్త మునగాల గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయానికి రూ.3,34,000 లు,ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

